## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:33 | మంగళవారం,ఆగస్ట్ 26, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే

## 'రాజ్యాంగ సవరణ'పై విపక్షాలకు అమిత్ షా కౌంటర్

దిల్లీ: ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా? అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ప్రముఖ జాతీయ మీడియా సంస్థ 'ఏఎన్ఐ'కి అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా అంశం పైనా స్పందించారు.

"విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలమని అనుకుంటున్నారు.



2లో..

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం



తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే.. అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు..

2లో

తెలంగాణ,
ఉస్మానియా రెండూ
అవిభక్త కవలలు
తెలంగాణ పదానికి
ప్రత్యామ్నాయం ఉస్మానియా
మహామహులంతా ఇక్కడి నుంచి
ఉద్భవించిన వారే
ఓయూకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా
ప్రతిపాదనలు
నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు
వెనకాడం
నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు
సిద్ధం
యూనివర్సిటీ అభివృద్ధి
అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
ఓయూలో వసతి గృహాలను
ప్రారంభించిన సిఎం
రేవంత్

## ప్రొ. కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు

ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్



2లో

## లాప్రోస్కోపీ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ: నల్గొండ జీజీహెచ్‌లో లాప్రోస్కోపీ యూనిట్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డా. నాగేశ్వర్‌రెడ్డి, విప్ బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో 129 కిలోల ఎండు గంజాయి పట్టివేత!



మిగతాది 2లో

సంగారెడ్డి: సంగారెడ్డిలో భారీ ఎత్తున ఎండు గంజాయి పట్టుబడిం. జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బం, పోలీసులు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండు కార్లలో 129 కిలోల ఎండు గంజాయిని గుర్తించినట్లు ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## పురోహితుడిని మోసం చేసిన సైబర్ నేరగాళ్లు



హైదరాబాద్: నగరంలో 52 ఏళ్ల పురోహితుడిని సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. పూజపేరుతో రూ.6లక్షలు కాజేశారు. ఈ ఘటన పాతబస్తీ పురానాపూల్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నట్లు నేరగాళ్లు చెప్పారు.

2లో



## మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు: సీఎం చంద్రబాబు



అమరావతి: వజ్రం అయినా సానబెడితేనే దాని విలువ తెలుస్తుందని.. మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులు ఇటీవల సాధించిన ఫలితాలు వారి సమర్థతను రుజువు చేస్తున్నాయని చెప్పారు. ఐఐటీ, నిట్, నీట్‌లో ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీఎం చంద్రబాబును సోమవారం కలిశారు. ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా సీఎం రూ.లక్ష చెక్కుతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ మేరకు చంద్రబాబు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ-నీట్ సెంటర్లలో కోచింగ్ పొంది ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్‌లో 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీట్లు సాధించారు. సచివాలయంలో నన్ను కలిసిన సందర్భంగా వారు తమ సంతోషాన్ని నాతో పంచుకుంటే ఎంతో సంతృప్తి కలిగింది. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందిన వారికి ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహకం, జ్ఞాపిక అందించి అభినందించాను. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా కొత్తగా మరో 7 ఐఐటీ-నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. సరైన సదుపాయాలు, శిక్షణ, సాయం అందిస్తే ప్రపంచంలోని అందరితో పోటీ పడే సత్తా మన విద్యార్థులకు ఉంది. వీరి విజయం ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలని ఆశిస్తున్నాను" అని సీఎం పేర్కొన్నారు.

## అనుమతి లేకపోతే కేబుల్ వైర్లు తొలగించొచ్చు: హైకోర్టు



హైదరాబాద్: విద్యుత్ స్తంభాలపై ఇంటర్నెట్, కేబుల్ వైర్ల తొలగింపుపై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఇటీవల రామంతాపూర్ విద్యుత్ ప్రమాద ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

2లో

# ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి

వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదు" అని అమిత్ షా అన్నారు.

**వాదోపవాదాల్లేకుంటే చట్టసభలు జీవంలేని రాతి భవనాలే**

"ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రధాని జైలుకెళ్తే ఆయనైనా రాజీనామా చేయాల్సిందే. ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా?" అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**నైతికత గురించి నాకు చెప్పొద్దు..**

130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. "రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుంది" అని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు.

**ధన్‌ఖడ్ రాజీనామా.. ఎక్కువగా లాగొద్దు**

ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. "ధన్‌ఖడ్‌జీ రాజ్యాంగ పదవిలో కొనసాగారు. ఆయన పదవీకాలంలో ఎన్నో మంచి పనులు చేశారు. వ్యక్తిగత అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదు" అని అమిత్ షా స్పష్టం చేశారు.
త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నిక గురించి ప్రస్తావిస్తూ.. "రాష్ట్రపతిని తూర్పు భారతం నుంచి ఎన్నుకున్నాం. ఇప్పుడు ఉపరాష్ట్రపతి దక్షిణాది నుంచి ఉండాలని అనుకున్నాం. దీనికి, తమిళనాడు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు.

## ఎరువులు అందుబాటులో ఉన్నాయి.. ఆందోళన వద్దు: మంత్రి అచ్చెన్న



అమరావతి: రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత ఉండదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు (%ఖఅఅయిుతీుజూబ ూఎష్ట్రుఅఖుఅనబ%) హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని చెప్పారు.
"ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధంగా ఉంది. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. కేంద్రం ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరాయి. 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయి. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి వచ్చింది. మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒడిశాలోని పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయి. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(%×ఖీమీ%) ద్వారా పర్యవేక్షిస్తున్నాం. మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు. నల్లబియ్యం, అరటి, చెరకు వంటి ప్రత్యేక పంటలకు ఎరువుల సరఫరా కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోంది"అని మంత్రి అచ్చెన్న వివరించారు.

## కోనసీమకు రైల్వే లైన్ లేకపోవడం దురదృష్టకరం: పీవీఎన్ మాధవ్



అమలాపురం: పర్యాటకంగా కోనసీమ మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరముందని భాజపా (%దీజీ%) రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ (%ూంఛీ మీుఎష్ట్రుఱ%) అన్నారు. అమలాపురంలో చాయ్ పే చర్చ, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు.
"కేరళ తరహాలో కోనసీమ ప్రాంతంలో అభివృద్ధి జరిగేలా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుంది. కోనసీమకు రైల్వే లైన్ లేకపోవడం దురదృష్టకరం. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ఉన్న సమయంలో రైల్వే లైన్‌కు సర్వే జరిగింది. కొంకణ్ రైల్వే తరహాలో ఇక్కడ అభివృద్ధి చేస్తే బాగుంటుంది. టెంపుల్ టూరిజం అభివృద్ధి చేసే అంశంపై దేవాదాయశాఖ దృష్టిపెట్టాల్సిన అవసరముంది. మనం ఆత్మనిర్భర్ భారత్ దిశగా అడుగులు వేయాలి. స్వదేశీ వస్తువుల కొనుగోలు పెరగాలి. ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటుంది. సీఎం చంద్రబాబు ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నారు" అని పీవీఎన్ మాధవ్ అన్నారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

మొదటిపేజీ తరువాయి

ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది
స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ–లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ–అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

## పురోహితుడిని మోసం చేసిన సైబర్ నేరగాళ్లు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలో 52 ఏళ్ల పురోహితుడిని సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. పూజపేరుతో రూ.6లక్షలు కాజేశారు. ఈ ఘటన పాతబస్తీ పురానాపూల్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నట్లు నేరగాళ్లు చెప్పారు. కల్నల్ సర్ ఆరోగ్యం బాగాలేదని.. 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితులు కావాలని తెలిపారు. అడ్వాన్స్ కింద రూ.3లక్షలు చెల్లిస్తామని చెప్పి.. తొలుత రూ.10 పంపారు. వీడియో కాల్ చేసి మిగతా డబ్బు పంపుతామని నమ్మించి డెబిట్ కార్డు, పిన్ వివరాలను తీసుకున్నారు. దాని నుంచి విడతల వారీగా నేరగాళ్లు రూ.5.99లక్షలు కాజేశారు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు వెంటనే 1930కి కాల్ చేశాడు. దీనిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మంత్రి లోకేశ్ చొరవ..

**ఏపీలో వినాయక మండపాలకు ఉచిత విద్యుత్**



అమరావతి: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. దీనిపై స్పందించిన మంత్రి.. సీఎం చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడారు.
రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేక జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గాదేవి మండపాలకి కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## సంగారెడ్డిలో 129 కిలోల ఎండు గంజాయి పట్టివేత!

మొదటిపేజీ తరువాయి



కారులో ప్రత్యేకంగా తయారు చేసిన క్యాబిన్‌లో గంజాయిని దాచి ఒడిశా నుంచి మహారాష్ట్రకి తరలిస్తుండగా వారిని పట్టుకున్నట్లు చెప్పారు. దొరికిన గంజాయి విలువ రూ.40లక్షలు ఉంటుందన్నారు. "గతంలో వీరిపై మన రాష్ట్రంలో కేసులు లేవు. గంజాయి తరలింపులో వీళ్లు ఒక్కోసారి ఒక్కో రూట్‌లో వెళ్తుంటారు. ఈసారి జాతీయ రహదారి-161 మీదుగా వెళ్తున్నారన్న సమాచారం ఆధారంగా వీరిని పట్టుకున్నాం. కాల్‌డేటా ద్వారా గంజాయి ఎవరు తెప్పిస్తున్నారో కనుక్కుంటాం. చివరి 6 నెలల్లో 80 కేసులు నమోదు చేశాం. ఇప్పటివరకు 280 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నాం"అని హరికిషన్ వివరించారు.

## ప్రొ. కొదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

మొదటిపేజీ తరువాయి

ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై
ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ-రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ-ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ-ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు-ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ-ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు-ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలం
టించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీ-ఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ-ఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీ-ఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీ-ఆర్ వైఖరులను టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

## అనుమతి లేకపోతే కేబుల్ వైర్లు తొలగించొచ్చు: హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో ఎయిర్‌టెల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని సంస్థ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టీజీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది కోరారు. వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# ఆశాల వర్కర్లకు పారితోషకాలు తగ్గిస్తే ఊరుకోం

- ఫిక్స్ డ్ వేతనం 18 వేలు నిర్ణయించి చెల్లించాలి
- ఏఎన్సీ టార్గెట్లతో అధికారుల వేధింపులు ఆపాలి
- పీహెచ్సీలలో కనీస సౌకర్యాలు కల్పించాలి
- జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ఆందోళన
- జిల్లా కలెక్టర్ కి వినతి
- దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి






ఓ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించాలని సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లిదుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారుతున్న ఆశా వర్కర్ల సమస్యలు మాత్రం పరిష్కరం చేయట్లేదు. కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఆశాలకు నేడు గుర్తింపు, గౌరవం కూడా లేదు. ధరలు పెరుగుతున్న వాటికీ అనుగుణంగా వేతనాలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదు. వేతనాలు పెంచుమని ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో ఆశాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాలు వర్తింపచేయాలి. శోభ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... 20 ఏళ్ళుగా పని చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషకం పేరుతో వెట్టి చాకిరీ చేయించుకుంటుంది. పారితోషకాలు తగ్గిస్తామని చెప్పడం సరైంది కాదు. తగ్గిస్తే ఊరుకోం. సుప్రీం కోర్ట్ తీర్పు కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా కనీస వేతనాలు చలంచకుండా ఆశ వర్కర్లను శ్రమ దోపిడీకి గురిచేస్తుంది. ఏ.ఎన్సి.సి టార్గెట్స్ తో ఏ.ఎన్.ఎం లు.. మెడికల్ ఆఫీసర్ లు ఇబ్బందులు గురిచేస్తున్నారు.సబ్ సెంటర్ డ్యూటీలను తీసివేయాలి. జిల్లా మాత శిశు ఆసుపత్రిలో ఆశ వర్కర్లకు కేటాయించిన ప్రత్యేక గదిని ఆశాలకు ఇవ్వాలి. పీహెచ్సీలలో ఆశాలకు కనీస సౌకర్యాలు కల్పించాలి. ప్రతి నెల జీతం రిపోర్ట్ చేసే ఏ.ఎన్.ఎం లల్లో కొంతమంది ఆశాలతో వారి రిపోర్ట్ లు కూడా ఆన్లైన్ చేస్తేనే జీతం చేస్తామని బెదిరిస్తున్నారు. ఆశాల పట్ల అధికారుల బెదిరింపులు ఆపాలి. ప్రతి నెల నెల వేతనాలు, అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లించాలి. ఈ కార్యక్రమంలో జి ప్రకాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు , చల్లూరి దేవదాస్ , అంబటి లక్ష్మణ్ సిఐటియు మండలల కన్వీనర్లు, పాయిరాల రాములు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి , సరోజ, విజయలక్ష్మి కవిత లీలావతి సువర్ణ అరుంధతి లక్ష్మి ఆశా యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మా ఇంట్లో నుండి మమ్మల్ని గెంటి వేశారు



**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (25 ఆగస్టు)**
కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో జగిత్యాల పట్టణానికి చెందిన తుదిగాని రాధమ్మ అనే వృద్ధురాలు తమ ను తమ ఇంట్లో నుంచి గెంటివేశారని కన్నీటి పర్యవంతమవుతూ మాట్లాడారు నా భర్త భీమయ్య మరణించిన తర్వాత రాములు అనే వ్యక్తి నేను భీమయ్య సంతానమని కొంతమంది పెద్ద మనుషుల సమక్షంలో మా కుటుంబంలోకి ప్రవేశించాడు.. అప్పటికే నాకు నలుగురు కూతుళ్లు ఒక ఏడాది బాబు.. భర్త లేని నాకు రాములు పెద్ద కొడుకుగా ఉంటాడనుకొని కుటుంబంలోకి ఆహ్వానించాం.. అప్పటి నుండి రాములు పథకం ప్రకారం మా కుటుంబంలోని ఆస్తులన్నిటిని తన పేరు పైన రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.. నా కుమారుడు వేణుగోపాల్ కోసం నా భర్త 13 గుంటల భూమి కొనుగోలు చేయగా అందులో నుండి 5 గుంటలు అమ్మగా మిగిలిన ఎనిమిది గంటల్లో రెండు గుంటలలో మేము ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్నాము.. రాములు ఇది నా తండ్రి ఆస్తి అని పార్టీషన్ డిడి పేరిట తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని మేము ఉంటున్న ఇంటిని కూలగొట్టి మమ్మల్ని ఇంట్లో నుంచి వెళ్ళగొట్టాడు. ఇప్పుడు నా కొడుకు కూడా మరణించాడు.. వృద్ధాప్యంలో ఉన్న నాకు నా భర్త నుండి సంక్రమించిన భూమి మరియు ఇల్లు తిరిగి ఇప్పించి రాములు పై చర్యలు తీసుకోవాలని విలపిస్తూ చెప్పింది

# ఘనంగా నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్



**జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 నల్గొండ జిల్లా**
నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి. జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.మాజీ ఎమ్మెల్యేలు డా. గాదరి కిశోర్ కుమార్ , ఎన్.భాస్కర్ రావు.మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్. జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణ రెడ్డి, ఒంటెద్దు నర్సింహ రెడ్డి. గుజ్జ యుగంధర్ రావు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున రెడ్డి తదితరులు

# కౌజు పిట్టల పెంపకం చేపల పెంపకం కూరగాయల తోటను సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్





**జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 25 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
కౌజు పిట్టల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరించాలని సూచించిన కలెక్టర్ 10 గుంటల స్థలం ఉన్న ప్రతి మహిళా రైతు కూరగాయలు పండించడానికి ముందుకు రావాలని జిల్లాలో వెయ్యి మంది మహిళా రైతులను గుర్తించాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేశాగిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జితేష్ వి పాటిల్ సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు తదనంతరం చేపల పెంపక యూనిట్‌ను పరిశీలించి వారికి అనేక సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి వారు పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు జిఐ వైరు ఎదురు గడలు పాలిథిన్ పేపర్ విత్తనాలు పెన్సింగ్ వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు పైలట్ ప్రాజెక్ట్‌గా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు మునగ సాగు కొర్రమీను చేపల పెంపకం కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు తరువాత సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్‌ను నిర్వహిస్తున్న శ్రీమతి మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు అక్కడే కూరగాయలు కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ సుజాతనగర్ యం పి డి ఓ యం ఆర్ ఓ లక్ష్మీదేవిపల్లి యం పి డి ఓ ఎపియం ఫాం రెండు మండలా ల ఎపియంలు సిసిలు పాల్గొన్నారు

# పురపాలక ఆద్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన కమీషనర్ మొహమూద్ షేక్



**కల్వకుర్తి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26**
కల్వకుర్తి.. పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మట్టి గణపయ్య విగ్రహాలను పుర కమీషనర్ మహ్మద్ షేక్ ప్రభుత్వ ఆదేశానుసారం మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేసారు. ఇట్టి విషయంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అందరూ మట్టి విగ్రహాలని పూజించాలని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆరంబ్ ఉత్సవాలు.



**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ ఆగస్టు25**
పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఆరంబు 2025 ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ మరియు హుజురాబాద్ మున్సిపాల్ కమీషనర్ సమ్మయ్య,కాలేజీ అడ్వైజర్ శ్రీ శాంతన్ రెడ్డి,కాకతీయ జూనియర్, కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండంట్ దాసరి కోటేశ్వర్ అతిథులుగా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు కలలుగన్న కలలని సహకారం చేయాలని ఇలాంటి ప్రలోభాలకు గురి కావద్దని చదువు ఆవశ్యకతను తెలియజేస్తూ జీవితంలో ఎలా ఎదగాలో వివరించారు .కళాశాల కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థాపించిన సంవత్సరం నుంచి ఇప్పటివరకు నాణ్యమైన విద్యను అందిస్తూ హుజురాబాద్ డివిజన్ చుట్టుపల్లె ప్రజలకు విజ్ఞానం అందిస్తూ హుజురాబాద్ డివిజన్లోనే ఏకైక డిగ్రీ కళాశాలగా నడుస్తుందని ఎన్ని ఇబ్బందులు ఉన్నా చదువులు మాత్రం మరవకుండా ముందుకెళుతూ ఎలాంటి చెడు ఆలోచనలు మీకు రావద్దు. ప్రభుత్వ ఉద్యోగం సాధించే విధంగా గ్రూప్స్ కోచింగ్ కూడా నిర్వహిస్తామని విద్యార్థుల కోసం ఎంతటి ఇబ్బందులు నైనా ఎదుర్కొని విద్యను బోధిస్తామని మాట్లాడారు. ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఇంత ఆనందంగా ఎలా ఉత్సవాలు జరుపుకుంటున్నారు అంతే ఆనందంగా మీ జీవితాల్లో కూడా ఆనందం ఉండాలని ఇలాంటి తప్పులకు తావు లేదని అమ్మానాన్నలను గురువులను మర్చిపోకుండా మీ గమ్యాన్ని చేరాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# ఓట్ చోరీ నిరహారదీక్షలో పాల్గొని,సంఘీభావం తెలిపిన వొడితల ప్రణవ్..




**జనసముద్రం,హుజురాబాద్ ఆగస్టు25**
కరీంనగర్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓట్ చోరీ నిరహారదీక్షలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ ఓట్ చోరీ పై ఆధారాలతో నిరూపించారని, దీనిపట్ల ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన చౌరస్తాలో ఇలాంటి దీక్షల వల్ల ప్రజలకు ఓట్ చోరీ పై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చీమలకొండూరు నుండి మోటకొండూరు వెళ్లే రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి

- సిపిఎం



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.25)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
సిపిఎం పార్టీ చీమలకొండూరు శాఖ ఆధ్వర్యంలో పోరుబాటలో భాగంగా చీమలకొండూరు వయా ముస్తాలపల్లి మీదుగా మోటకొండూరు వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య డిమాండ్ చేశారు.భువనగిరి జిల్లా కేంద్రం నుండి చీమలకొండూరు మీదుగా ముస్తాలపల్లి నుండి మోటకొండూరు వెళ్లే రోడ్డు గుంతల మాయంగా మారి అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నది. రోజు అనేకమంది ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు పరిశ్రమలో పనిచేసే కార్మికులు అనేకమంది రోడ్డుపై వెళ్తుంటారు.గుంతల మయంగా మారిన రోడ్డు వల్ల ప్రమాదాలు జరిగి అంగవైకల్యంతో ఇబ్బందులు పడుతున్న వారు కొంతమంది,ప్రాణాలు కోల్పోయిన వారు అనేకమంది ఉన్నారని,వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలన చేయడం జరిగింది. గ్రామంలో అండర్ డ్రైనేజీ,సిసి రోడ్లు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు, గ్రామపంచాయతీ కార్యాలయం పూర్తి కానందున నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అధికారులను ప్రజా ప్రతినిధులను ప్రజలను సమీకరించి నిలదీసే రోజులు వస్తున్నాయని, సిపిఎం ప్రజా పోరాటాలకు సిద్ధమవుతుందని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోడ ఆంజనేయులు, రావుల పోశయ్య, రావుల కిష్టయ్య, మాదాను జోజీ, జంగంపల్లి రాములు, పల్లెర్ల యాదగిరి, ఎలిమినేటి ఐలయ్య, రావుల రాజు,వడ్డేబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ రైతుల రుణ మాఫీ ట్రాక్టర్ల యాత్ర లో పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు 25)**
**జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ రైతు సహకార సంఘం పరిధిలో 1189 మంది రైతుల రుణమాఫీ చేయకుండా వారికి మొండి చేయి చూపి ప్రశ్నించిన ప్రతిసారి కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం ఘట్కేసర్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.తమ ప్రాంత రైతుల ఆవేదనను వారికి జరిగిన అన్యాయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చేందుకు నిర్వహిస్తున్న



ట్రాక్టర్ల ర్యాలీని కలెక్టరేట్ గేటు వద్ద అడ్డుకున్న పోలీసులు,ఈ విషయంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి,గేటు వద్దనే బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఆ తర్వాత ప్రజా ప్రజా వాణి నిర్వహిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా ని కలిసి వినతిపత్రం అందజేసి,ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ అమలు పరచి రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి.

- మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి.
- సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.
- డీజే లకు అనుమతులు లేవు.
- గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం
- వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**ఖానాపూర్ నియోజక వర్గం జన సముద్రం న్యూస్ ఆగస్టు 26**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా ఆదివారం రోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్–ఉన్– నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్., నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో - 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను




ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24/7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. , విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ గారు హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి గారు అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

- ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను ప్రారంభించిన వేముల మహేష్ గౌడ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.25) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:**

ఇందిరమ్మ ఇంటి స్లాబ్ వేయు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కొరకు ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా ఘట్కేసర్ మున్సిపల్ ఘనపురం గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా పకీర్ టేక్య తండాలో నానావత్ బుజ్జి బాయి బిక్షపతి కు మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటికి సోమవారం రోజున స్లాబ్ వేయడం జరిగింది.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ హాజరై కొబ్బరి కాయ కొట్టి స్లాబ్ పనులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు నానావత్ సురేష్ నాయక్,ఇందిరమ్మ కమిటి సభ్యులు నానావత్ శివాజి నాయక్,నాయకులు బానోత్ రమేష్ నాయక్,వడ్త్యా సురేష్ నాయక్,నానావత్ రాజకుమార్ నాయక్,మూడవత్ యాకుబ్ నాయక్ ఇండ్ల లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 27**



కూకట్పల్లి కెపిహెచ్బి పరిధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో చైర్మన్ కుమారస్వామి జన్మదినము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం కుమారస్వామి చేతుల మీదుగా నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించి అనంతరం కుట్టు మిషన్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందని.. అంతేకాకుండా కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళలకు పార్కులను నిర్మించడం. వారు ఆర్థికంగా బలపడడానికి తక్కువ వడ్డీ రుణాలు అందించడం .వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ.. బి ఆర్ ఎస్ నాయకులు రాజేష్ రాయి, తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

- మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజాహితయాత్ర కాదు పిచ్చియాత్ర
- కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ను ఖతం చేసే యాత్ర
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి.
- ప్రొద్దున లేస్తే ప్రజలకు ఏం చేయాలని తప్పించే కరీంనగర్ ముద్దుబిడ్డ బండి సంజయ్.
- హిందూ ధర్మం కోసం సనాతన ధర్మ కోసం నిరంతరం పోరాడే పార్టీ బిజెపి పార్టీ.
- ఈ విధంగా మాట్లాడే బిఆర్ఎస్ పార్టీ గెస్ట్ హౌస్ లో రెస్ట్ తీసుకుంటుంది.
- బిజెపి పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్.

**జనసముద్రం న్యూస్ 26 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**





ప్రజాహిత పాదయాత్రలో భాగంగా కరీంనగర్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బండి సంజయ్ పైన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను మండల సర్కిల్లో దహనం చేయడం జరిగింది అనంతరం శ్రీకాంత్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, మహేష్ గౌడ్ చేస్తున్నది ప్రజాహిత యాత్ర కాదు ఇది ఒక పిచ్చి యాత్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలను అవమానించే యాత్ర అని మహేష్ కుమార్ గౌడ్ పై నిప్పులు చెరిగారు కచ్చితంగా మహేష్ కుమార్ గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ పొద్దున లేస్తే ప్రజలకు ఏం చేయాలో అని తపించే కరీంనగర్ ముద్దుబిడ్డ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా అభివృద్ధికి సుమారు ఎనిమిది వందల కోట్లు తీసుకువచ్చిన ఘనత బండి సంజయ్ ది ఆరు గ్యారెంటీలు అంటిరి మీ ప్రభుత్వం కనీసం రాజీవ్ యువ వికాస పథకం పేద చదువుకున్న విద్యార్థులకు జాడ పత్తా లేకుండా పోయింది ఫ్రీ బస్సు అని చెబుతూనే పండగలకు అడ్డగోలుగా ఇష్టం వచ్చినట్లుగా చార్జీలు పెంచుతున్నారు మీరు ఇచ్చిన హామీలు పేద ప్రజలకు అందుతున్నాయ అని కాకుండా ఇలా ఒక వ్యక్తి మీద బండి సంజయ్ పై ఇలా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు మేము భారతీయ జనతా పార్టీ కార్యకర్తలమని మల్లొకసారి గుర్తు చేస్తున్నాను ఈ విధంగా తల పొగురుతూ మాట్లాడినటువంటి టిఆర్ఎస్ పార్టీ గెస్ట్ హౌస్ కే పరిమితం అయింది నువ్వు కూడా ఇలాంటి పోకడలకు పోతే నువ్వు నీ పార్టీకి ఇలాంటి గతి పట్టే దుస్థితి నీ వల్లే అవుతుంది అని హెచ్చరిస్తున్నాను చివరగా మేము రోజు స్నానం చేస్తాము గుడికి పోతాము బొట్టు పెట్టుకుంటాం నా బొట్టు చెమటకు పోయింది అని ఎద్దేవా చేస్తున్నావు నీలాంటివారు గుడికి పోయేది బొట్టు పెట్టుకునేది మీరు రాజకీయాలలో ఎదగాలి అని మీ స్వార్ధంగా తరచూ చేసే పని కానీ మా బండి సం జయ్ మాత్రం మా కరీంనగర్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అలాగే తను పోయే ప్రతి దేవాలయాల సనాతన ధర్మాన్ని కాపాడే గొప్ప వ్యక్తి బండి సంజయ్ అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కూడుతడి చిరంజీవి,జానగం కిష్టయ్య, చిరురాల వెంకటేష్,ఎర్రగొల్లా రాజు, అల్లి కుమార్, పోలు కోటి, చదిరం రాకేష్, క్రిష్ణమా రాజు, శివసేన, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హేమదుర్గ అమ్మవారి 25వ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 27**



కూకట్పల్లి మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా దగ్గరలో ఉన్న శ్రీ హేమ దుర్గ అమ్మవారి దేవస్థానం 25వ వార్షిక ఉత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారినీ ఆలయాన్ని పూలమాలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బండి రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు హెూమాలు నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఆగస్ట్ 25 మెదక్ జిల్లా**



శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి నారాయణ మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సాయం గా 5000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీన రవీందర్, ఉప్పలపు లింగం రాజ్, బర్మల గోపాల్, పసుల శ్రీనివాస్, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.ఎ

# నీలం బావిలో పది గొర్రెల అపహరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.25) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని గొల్ల గూడెం గ్రామం నీలం బావి లో గుర్తుతెలియని దుండగులు పది గొర్రెలను అపహరించిన సంఘటన చోటుచేసుకుంది.మండలంలోని నీలం బావి గ్రామానికి చెందిన ఎర్రబోయిన బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21 వ తేదీన తన గొర్లను మందలో తోలి ఇంటికి వెళ్ళాడు.బిక్షపతి అనారోగ్యంతో గొర్ల మందను తన కుమారుడికి చూసుకోమని చెప్పాడు.ఆదివారం ఉదయం బిక్షపతి తన గొర్లమంద వద్దకు వెళ్లి చూడగా 10 గొర్లను గుర్తుతెలియని దుండగులు అపహరిచినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.సంఘటన స్థలాన్ని గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ పరిశీలించి బాధితుడికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుత నరసింహ,గ్రామస్తులు బొడ్డు నర్సింగరావు,ఎర్రబోయిన మహేష్,ఉడుత శ్రీశైలం,ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దెందుకూరు ప్రాథమిక పాఠశాల లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 25,**



దెందుకూరు ప్రాథమిక పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్న పగిడిపల్లి గీతిక పుట్టినరోజు సందర్భంగా, గీతిక అమ్మా నాన్న గార్లు పగిడిపల్లి ప్రసాద్ సుమాంజలి పాఠశాల లో విద్యార్థినీ విద్యార్థులు అందరికీ స్వీట్స్ చాక్లెట్స్ చికెన్ బిర్యానీ తో భోజనం అందించారు దెందుకూరు ప్రైమరీ స్కూల్ తరుపున గీతికకు మరియు వారి తల్లిదండ్రులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయినీ ఉపాధ్యాయులు అంగన్వాడీ హెల్పర్స్ మరియు మధ్యాహ్నం భోజన సిబ్బంది స్కూల్ అసిస్టెంట్ పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

**జనసముద్రం న్యూస్ ఆగస్ట్:25 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు జిల్లాలోని 21 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి తరగతుల ప్రారంభించడానికి ప్రభుత్వము నుండి అనుమతి వచ్చిన సందర్భంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఈ 21 పాఠశాలల పరిధిలోని నాలుగు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీ ప్రైమరీ తరగతులలో జరిపించడానికి మండల విద్యాశాఖ అధికారులు ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు ఈ



పిల్లలకు కావలసిన యూనిఫామ్ పుస్తకాలు క్రీడా పరికరాలు అందించనున్నామని పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య సహాయం కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు పిల్లలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని ప్రతి పాఠశాలలో కనీసం 20 మంది పిల్లలు ఉండేటట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసి పిల్లలను ఒక పండగ వాతావరణం లో పాఠశాలల్లో చేర్పించుకోవాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి నాగలక్ష్మి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లేనినా మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

# కవ్వాల్ పులుల అభయారణ్యంకి ఒక రక్షణ కవచం (హంటర్)జాగిలం

- కలప దొంగలకు వన్యప్రాణుల వేటగాళ్లకు చుక్కలే
- ట్రైనింగ్ లో దేశంలోనే మూడవ బహుమతి పొందిన (హంటర్) జాగిలం

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 26**

కవ్వాల్ అభయారణ్యంలో పులుల సంరక్షణ ప్రాంతంలో జన్నారం డివిజన్ అటవీ అధికారులు నూతనంగా ఒక జాగిలాన్ని (హంటర్ )తీసుకువచ్చారు. ఈ జాగిలానికి ఉన్న ప్రత్యేకత భారత దేశంలో మరే శునకానికి ఉండదని డాగ్స్ స్కాడ్ లావుడ్య అనిల్ కుమార్ తెలిపారు. బెల్జియం మిలియన్ జాతికి చెందిన ఈ డాగ్ సుమారుగా చుట్టుపక్కల ఉన్న కిలోమీటర్



వరకు వాసనతో పసిగట్టగలదు. అని శబ్ద ధ్వనిలో మనిషి కంటే 20 రేట్లు వాసన పసిగట్టడంలో మనిషి కంటే 200 రేట్లు గుర్తించేలా ఉంటుందని అన్నారు. కలప దొంగలను వన్యప్రాణుల వేటగాళ్ల ను గుర్తించడంలో ఇది చాలా దృఢంగా ఉంటుందని తెలిపారు. హంటర్ కు ప్రతిరోజు ఉదయం రన్నింగ్ టైం, వారంలో ఐదు రకాల ఆహార పదార్థాలు తీసుకుంటుంది. అని తెలిపారు.హంటర్ ట్రైనింగ్ లో దేశంలోనే మూడవ బహుమతి పొందిన జాగిలంగా



గుర్తించబడినది అని తెలిపారు. హంటర్ కవ్వాల్ పులులు అభయారణ్యంలో ఒక కవచంలా పనిచేస్తుందని ఇంతకుముందు ఉన్న జర్మన్ షెఫర్డ్ జాగిలం(చీత) కంటే 20 రేట్లు వాసన 10 రెట్లు ధ్వని పసిగట్టే శక్తి ఉంటుంది అని చెప్పారు. హర్యానాలోని చండీఘడ్ నేషనల్ ట్రైనింగ్ సెంటర్ డాగ్స్ అండ్ యానిమల్స్ లో హంటర్ కు ఏడు నెలలుగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆగస్టు 9న డివిజన్ పరిధి లోకి తీసుకువచ్చి నట్లు హంటర్ శిక్షణ పరిరక్షణ, బీట్ ఆఫీసర్ లావుడ్య అనిల్ కుమార్ తెలిపారు.

# సిపిఎస్ ను రద్దు చేసి మాట నిలబెట్టుకోవాలి

- సిద్ధోజు కవిత, టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 25**

మహబూబాబాద్ జిల్లా లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ టి పి టి ఎఫ్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ఏర్పాటు అయి 20 నెలలు కావస్తున్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు ఏవి పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాలు లేక కొట్టుమిట్టాడుతుంటే వాటిని అభివృద్ధి చేయాల్సింది పోయి కొత్తగా తెలంగాణ ఫౌండేషన్, తెలంగాణ స్కూల్స్ పబ్లిక్ స్కూల్స్ పేరుతో నూతన పాఠశాలలు ఏర్పాటు చేయడానికి ముందుకొస్తుందని ఇది సహాయకం కాదన్నారు. వేల కోట్లు ఖర్చుపెట్టి కొంత పాఠశాలలు నిర్మించడం మానేసి ఉన్న పాఠశాలను అభివృద్ధి చేయాలని హితవుపలికారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్స్ చుంచు శ్రీశైలం, సోమవారం ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చీకటి వెంకట్ రామ్ నర్సయ్య ఉపేందర్, మల్లెల సాంబయ్య, జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, గుగులోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన దీక్ష విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు

- బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.25) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ ఎయిమ్స్ లో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని సోమవారం నాడు తలపెట్టిన నిరసన దీక్ష బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోలి సంతోష్ రెడ్డి వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి,అక్కడి నుండి ఎయిమ్స్ వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు ర్యాలీగా బయలుదేరి ఎయిమ్స్ గేటు ముందర రెండు గంటల పాటు శాంతియుతంగా నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ



మండల అధ్యక్షులు పిట్టల అశోక్ మరియు మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికంగా భూములు కోల్పోయిన బీబీనగర్ వాసులకు ఉద్యోగాలు కల్పించాలి. ఈ ఉద్యోగాల విషయంలో అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్ల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, దీనికి సంబంధించిన అధికారులు వచ్చి సమాధానం చెప్పేంతవరకు దీక్షను కొనసాగిస్తామని చెప్పడంతో,ఎయిమ్స్ డైరెక్టర్ కొంతమందికి అనుమతినిచ్చి ఈ విషయంపై స్పష్టమైన హామీ ఇచ్చి,ఒకవేళ అవినీతి జరిగినట్లు నిరూపణ అయితే తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ,దేవరకొండ శ్రీనివాస్,మహమ్మద్ మిట్టు,అమృతం శివకుమార్,దేవరప్పుల పృథ్వీ,పంజాల మహేష్,సోమ శ్రీనివాస్ రెడ్డి,కట్ట నరేష్,పొట్ట సున్నం రాజు,పొట్ట అంజి,రాంపల్లి జంగయ్య, బోయిని కృష్ణ,రాంపల్లి కుమార్, శ్రీనివాస్ రెడ్డి,పరంకుశం,పొట్ట శ్రీనివాస్, శివ, నరేష్ యాదవ్, శ్రీకాంత్, జానీ పాషా,సద్దాం హుస్సేన్, రామ్ కుమార్ శర్మ,శివకుమార్,బింగి శేఖర్,ఫసియుద్దీన్,తూర్పాటి నరసింహ, జలీల్, జాడ సంతోష్, రాము, నవాజుద్దీన్, గణేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం పర్యావరణం ను పరిరక్షిద్దాం . కార్పొరేటర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 27**

కూకట్పల్లి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపీణీ అభినందనియం కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని జి హెచ్ ఎం సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం ను సమత నగర్ కాలనీ లోని కార్పొరేటర్ కార్యాలయంలో ప్రారంభించి, ప్రజలకు పంపిణీ చేసిన హైదర్



నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ కార్యక్రమంలో డివిజన్లోని వివిధ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# బిపి మండల్ 107 జయంతి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 20 ఐదు**



మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ 107 జయంతిని పురస్కరించుకొని పింద్రాల రాందాసు టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించిన మహబూబాద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు మొకు దెబ్బ జిల్లా అధ్యక్షులు మంజుల రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు దుర్గేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఆగస్ట్ 25 మెదక్ జిల్లా**

శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో మంగలి నారాయణ మరణించిన విషయం తెలుసుకున్న బిజెపి నాయకుడు గుడికడి లింగాగౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం గా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, చంద్రమౌళి, ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్, రవి,ఉప్పలపు లింగం రాజ్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# మట్టి వినాయక ప్రతిమలను పంచిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 27**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో పర్యావరణ హితమే లక్ష్యంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందించిన మట్టి వినాయక విగ్రహాలను డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తా వద్ద కార్పొరేటర్ చేతులమీదుగా డివిజన్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది కావున మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, విషపదార్థాలు ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది కాబట్టి ప్రజలందరూ మట్టి గణనాథులనే పూజించాలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, లింగం, రాజుగౌడ్, అర్వరవి, సంపత్, ఎస్.ఆర్.పి ఎ. నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఏ మల్లేష్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమాన స్పంద స్థితిలో మృతి భర్తపై బంధువులు దాడి

**జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**



అశ్వారావుపేట మండలంలో.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం విశ్వన్నాథపురం గ్రామానికి చెందిన లక్ష్మీప్రసన్న(33) అనే మహిళకు.ఖాన్ఖాన్పేట గ్రామానికి చెందిన పూల నరేష్ బాబుకు 2015లో వివాహం జరగగా. మూడేళ్ల నుండి అశ్వారావుపేటలో నివాసం ఉంటున్న దంపతులు. శనివారం లక్ష్మీప్రసన్న మెట్ల మీద నుండి కిందపడిపోయిందని, ఆసుపత్రికి తీసుకొచ్చామని అత్తమామలకు ఫోన్ చేసి చెప్పిన నరేష్ బాబు.ఆసుపత్రికి వెళ్లి ఎముకలుతేలి దీనస్థితిలో ఉన్న లక్ష్మీప్రసన్న మృతదేహాన్ని చూసి షాకైన తల్లిదండ్రులు.శరీరమంతా కొత్త గాయాలు.పాత గాయాల ఆనవాళ్లు చూసి అనుమానస్పద మృతిగా పోలీసులకు ఫిర్యాదు చేసిన.లక్ష్మీప్రసన్న తల్లిదండ్రులు.రెండేళ్లుగా తమ కూతురిని గదిలో నిర్బంధించి కనీసం తమను చూడనివ్వలేదని.అదనపు కట్నం కోసమే నరేష్ బాబు కుటుంబం లక్ష్మీప్రసన్నను హతమార్చారని ఆరోపిస్తు. అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్లో మృతదేహంతో ధర్నాకు దిగిన గ్రామస్తులు. పోలీసుల తీరుపై పలు అనుమానాలు పోలీసు వాహనం వేరే వ్యక్తులకు ఎలా ఇస్తారు అంటే ముడుపులు ఏమన్నా అందాయా హతమార్చిన నరేష్ బావకు. పోలీసుల వాహనం ఎలా ఇచ్చారు. అంటూ పోలీసులు డాం డాం అంటూ నినాదాలు చేశారు. మృతురాలికి న్యాయం జరిగేదాకా మేము ధర్నా విరమింప చేసేది లేదని. నడిరోడ్డుపై బేటాయించిన కల్లూరు మండల గ్రామస్తులు. రంగంలోకి దిగిన పోలీసులు ఏమి చేయలేక చేతులు ఎత్తేశారు. కల్లూరు మండలానికి చెందిన మృతురాలి తరపు పెద్ద మనుషులు వచ్చి సరిచెప్పి. ధర్నాను విరమింప.చేశారు.

# చలో కలెక్టరేట్ - రైతుల ట్రాక్టర్ల యాత్ర

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.25) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**





తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘట్కేసర్ శివారెడ్డి గూడ హనుమాన్ టెంపుల్ నుండి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్ల తో ర్యాలీ తీసి నిరసన వ్యక్తం చేసిన ఉమ్మడి ఘట్కేసర్ మండల రైతులు మరియు అఖిలపక్ష నాయకులు.రైతులకు జరిగిన అన్యాయాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చేందుకు నిర్వహిస్తున్న ట్రాక్టర్ల ర్యాలీని కలెక్టరేట్ గేటు వద్ద అడ్డుకున్న పోలీసులు,రైతులు గేటు వద్దనే బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఆ తర్వాత ప్రజా ప్రజా వాణి నిర్వహిస్తున్న కలెక్టర్ రాధిక గుప్తా ని కలిసి వినతిపత్రం అందజేసి ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు రుణమాఫీ సాధన సమితి కన్వీనర్ కంట్లం గౌరీ శంకర్ (శంకరప్ప),బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభా రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,రేసు లక్ష్మా రెడ్డి,డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి,కొమ్మిడి దామోదర్ రెడ్డి,బొడిగె శ్రీను,వరద చెన్నప్ప,కంట్లం వీరారెడ్డి,బొక్క కృష్ణారెడ్డి,చిలుకూరి ఆనంద్,కట్ట మధుసూదన్,తమ ట్రాక్టర్లతో వచ్చిన రైతులు గడిల సంజీవ రెడ్డి,దొంతులపల్లి వీరారెడ్డి,అర్థద బుచ్చిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,బి రెడ్డి రవీందర్ రెడ్డి,పడమటి ప్రతాపరెడ్డి,అఖిలపక్ష నాయకులు,రైతులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ సరిపడా యూరియాను తక్షణమే సరఫరా చేయాలి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 25**

సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ,మరియు అఖిల భారత రైతు- కూలీసంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ గారికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ సనప పొమ్మయ్య ,బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా మైదాన ప్రాంతంలో అరకొర వర్షాలతో రైతాంగం బోర్లు బావుల ద్వారా అష్ట కష్టాలు పడి సేద్యం చేసి నాట్లు వేసినారు చల్లుదామంటే యూరియా అందుబాటు లేక మహా ఇబ్బంది పడుతున్నారు. పైరులు దెబ్బతింటున్నవి ప్రభుత్వపరంగా గాని, బహిరంగ మార్కెట్లో కానీ యూరియా అరకొరగా దొరుకుతుంది. అధికారుల కనుసన్నలలో రాజకీయ నాయకుల చాటుమాటు సిఫారసులతో బహుకొద్దీ మందికి యూరియా లభిస్తున్నది. దీనికి తోడు బ్లాక్ మార్కెట్ లో రైతుల అత్యవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉన్న కొద్దిపాటి యూరియాను అధిక ధరలకు అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంకా కొంతమంది అక్రమ వ్యాపారులు గోడౌన్లలో, నిలువ కేంద్రాల్లో, అక్రమంగా యూరియాను దాచి రాత్రికి రాత్రి అమ్ము కుంటున్నారు. ప్రభుత్వం అదిగో యూరియా తెప్పిస్తున్నాం, ఇదిగో రేపు వస్తుంది. అని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం శూన్యం. ప్రభుత్వం అలసత్వాన్ని ,మొద్దు నిద్రను వీడి తక్షణమే యూరియాను దిగుమతి చేసుకొని ఈ సీజనుకు సరిపడా రైతాంగానికి తక్షణమే ఇవ్వాలన్నారు. లేనట్లయితే సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగంతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. "అదునాపదదునా" అన్నట్లుగా ఇంకా ఆలస్యం జరిగితే వరి పంట తీవ్రంగా దెబ్బతింటుంది. ప్రభుత్వం చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న




చందంగా ప్రభుత్వం.వ్యవహరించకూడదని అన్నారు. తక్షణమే అక్రమంగా నిలువ చేసిన గోడౌన్ల పై అధికార యంత్రాంగం దాడులు నిర్వహించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి.అలాగే సన్న,చిన్నకారు, పేద రైతాంగానికి సబ్సిడీపై సరిపడినంత యూరియాను తక్షణమే సరఫరా చేయాలి. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్.కె మదార్, ఆరెం కోటక్క, జవ్వాజి బాలయ్య, జాటోత్ భి క్షపతి, హెచ్చ్ యాకయ్య, జిన్నా కవిత, లింగా చారి, కృష్ణ, సరిత, కాటమరాజు, ఎర్రయ్య, ధారావత్ సుమన్, గణేష్, భానోత్ వీరన్న, సట్ల యాకయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు .

**ఇట్లు**

**కే భాస్కర్ రెడ్డి.**

**అఖిలభారత రైతు కూలీ సంఘం**

**జిల్లా నాయకులు**

**మహబూబాబాద్, మరియు అఖిల భారత రైతు- కూలీసంఘం( ఏఐకేఎంఎస్ )సంయుక్త ఆధ్వర్యంలో**

మహబూబాబాద్ జిల్లా జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ కి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ సనప పొమ్మయ్య ,బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా మైదాన ప్రాంతంలో అరకొర వర్షాలతో రైతాంగం బోర్లు బావుల ద్వారా అష్ట కష్టాలు పడి సేద్యం చేసి నాట్లు వేసినారు చల్లుదామంటే యూరియా అందుబాటు లేక మహా ఇబ్బంది పడుతున్నారు. పైరులు దెబ్బతింటున్నవి ప్రభుత్వపరంగా గాని, బహిరంగ మార్కెట్లో కానీ యూరియా అరకొరగా దొరుకుతుంది. అధికారుల కనుసన్నలలో రాజకీయ నాయకుల చాటుమాటు సిఫారసులతో బహుకొద్దీ మందికి యూరియా లభిస్తున్నది. దీనికి తోడు బ్లాక్ మార్కెట్ లో రైతుల అత్యవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉన్న కొద్దిపాటి యూరియాను అధిక ధరలకు అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంకా కొంతమంది అక్రమ వ్యాపారులు గోడౌన్లలో, నిలువ కేంద్రాల్లో, అక్రమంగా యూరియాను దాచి రాత్రికి రాత్రి అమ్ము కుంటున్నారు. ప్రభుత్వం అదిగో యూరియా తెప్పిస్తున్నాం, ఇదిగో రేపు వస్తుంది. అని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం శూన్యం. ప్రభుత్వం అలసత్వాన్ని ,మొద్దు నిద్రను వీడి తక్షణమే యూరియాను దిగుమతి చేసుకొని ఈ సీజనుకు సరిపడా రైతాంగానికి తక్షణమే ఇవ్వాలన్నారు. లేనట్లయితే సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగంతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. "అదునాపదదునా" అన్నట్లుగా ఇంకా ఆలస్యం జరిగితే వరి పంట తీవ్రంగా దెబ్బతింటుంది. ప్రభుత్వం చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వం.వ్యవహరించకూడదని అన్నారు. తక్షణమే అక్రమంగా నిలువ చేసిన గోడౌన్ల పై అధికార యంత్రాంగం దాడులు నిర్వహించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి.అలాగే సన్న,చిన్నకారు, పేద రైతాంగానికి సబ్సిడీపై సరిపడినంత యూరియాను తక్షణమే సరఫరా చేయాలి. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్.కె మదార్, ఆరెం కోటక్క, జవ్వాజి బాలయ్య, జాటోత్ భి క్షపతి, హెచ్చ్ యాకయ్య, జిన్నా కవిత, లింగా చారి, కృష్ణ, సరిత, కాటమరాజు, ఎర్రయ్య, ధారావత్ సుమన్, గణేష్, భానోత్ వీరన్న, సట్ల యాకయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# వైజాగ్ కాలనిని రాష్ట్రంలోనే మొదటి ఏకో టూరిజం ప్రాంతంగా మార్చే కార్యక్రమం చేపడుతున్నాం : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 26 నల్గొండ జిల్లా. నేరేడు గొమ్ము**





నేరేడుగొమ్ము మండలంలోని వైజాగ్ కాలని వాసుల సమస్యల పరిష్కారం కొరకై నేడు దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తన నివాసం వద్ద స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్వైజాగ్ కాలనిని రాష్ట్రంలోనే మొదటి ఎకో టూరిజం ప్రాంతంగా మార్చే కార్యక్రమం.చేబడుతున్నాం.వైజాక్ కాలానికి త్వరలో ఎకో టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసి కాలని వాసులకు జీవన ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేబట్టబోతున్నాం. వైజాగ్ కాలనికి వచ్చే పర్యాటకులకు తగిన రక్షణ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,సర్వయ్య యాదవ్ ,మాజీ వైస్ ఎంపీపీ పాప నాయక్, సిఐ బీసన్న, ఎస్సై, యువ నాయకులు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దెందుకూరు ఎస్సీ కాలనీ ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డ్, షూలు, మరియు జిరాక్స్ ప్రింటర్ లను పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ గారు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్టు 25,**






మండల పరిధిలోని దెందుకూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు డి శ్యామలరావు గారి అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్ట్, ఐడికార్డ్, షూలు మరియు జిరాక్స్ ప్రింటర్ బహుకరణ కార్యక్రమం జరిగింది. దెందుకూరు ప్రైమరీ పాఠశాల అభివృద్ధి ప్రధాతలు శ్రీ కొమరగిరిశ్రావణ్ కుమార్ లతా గార్లు 25వేలు. విలువచేసే టై, బెల్ట్, ఐడికార్డ్ షూ లను వితరణ చేసినారు అంతేకాకుండా శ్రీ బంకారవి , డా.హాకల్య గార్ల 20 వేల రూపాయలు విలువచేసే జిరాక్స్ ప్రింటర్ విద్యార్థులకు పంపిణీ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారు మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, జీవితాన్ని మలుపు తి ప్పేది, ప్రపంచాన్ని పరిచయం చేసేది, ఆత్మవిశ్వాసాన్ని పరీక్షించేది, సామర్థ్యాన్ని నింపేది, అక్షర పరిజ్ఞానాన్ని కలిగించేదే విద్య అని అన్నారు. ఆ విద్య విద్యార్థులందరూ నేర్చుకుని మంచి పౌరులుగా జీవించాలని, అందరి విద్యార్థులకు ప్రతి ఒక్కరికకీ టై, బెల్ట్, ఐడికార్డ్, షూలు, మరియు జిరాక్స్ ప్రింటర్ ను ఇవ్వడం చాలా అభినందనీయమని తెలిపారు. దెందుకూరు గ్రామ వాస్తవ్యులు బంకా రవి డా,హాకల్య దంపతులు ప్రతి సంవత్సరం విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు గత కొన్ని సంవత్సరాల నుండి ఇవ్వడం జరిగింది , బంకా రవి గారికి దెందుకూరు గ్రామం పై ఉన్న ప్రేమా మమకారం అని దీని ద్వారా తెలుస్తుంది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, సూదుల లక్ష్మీ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సొసైటీ డైరెక్టర్ నన్నెబోయిన గంగరాజు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ , యం ఈ ఓ ప్రభాకర్, సూదుల లక్ష్మీ, పగిడిపల్లి సంజీవ్ రావు జ్యోతి దంపతులను స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ ఘనంగా సన్మానించారు

# గణేష్ నవరాత్రి వేడుకలు సామరస్యంతో జరుపుకోవాలి

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధిఆగస్టు 25, 2025:**

ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, పంచాయితీ, పోలీస్, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో మండపాలను నిర్మించవద్దని, రక్షణతో కూడిన వైరింగ్ వ్యవస్థను వినియోగించాలని, షార్ట్ సర్క్యూట్ లను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని



తెలిపారు. ఇన్వర్టర్లు, జనరేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని, విద్యుత్ సిబ్బందితో వైరింగ్ తనిఖీ చేయించుకోవాలని, ఇందు కొరకు టోల్ ఫ్రీ నం.1912లో సంప్రదించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి మండపం ఎత్తు, వెడల్పు, ఏర్పాటు చేసిన ప్రదేశం వివరాలను సమర్పించినట్లయితే నిమజ్జనం రోజున రూట్ మ్యాప్ రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం రోజున ఆబ్కారీ మధ్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో డ్రై డే నిర్వహించాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాను చెరువులు, గోదావరి నది, ఇతర నిమజ్జన ప్రాంతాలను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని, మున్సిపల్, పంచాయితీ శాఖల



ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిమజ్జనానికి అవసరమైన లైట్లు, క్రేన్లు ఇతర ఏర్పాట చేయాలని తెలిపారు. మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ (ఐపీఎస్) మాట్లాడుతూ గత సంవత్సరం 2 వేల 400 విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయడం జరిగిందని, ఈసారి మండపాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి గొడవలు, ప్రాణ నష్టం జరగకుండా నిఘా నిర్వహిస్తామని, మండపాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మండపాలలో రాత్రిపూట నిర్వాహకులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, భారీ విగ్రహాల వద్ద సి. సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# హైకోర్టు ఆదేశాల మేరకు ధనకుంటపై చేపట్టిన విచారణ

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 25: డిండి :-**





నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో 14 వ సర్వే నంబరులో ఆక్రమణకు గురైన ధనకుంట శిఖం భూమి విషయంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్,నీటి పారుదల శాఖ డి.ఈ శ్రీనివాస్,సర్వేయర్ ముత్తయ్య ల ఆధ్వర్యంలో సోమవారం విచారణ చేపట్టారు.ఇటీవల నిర్వహించిన సర్వేలో ఎఫ్టిఎల్ 7.10 ఎకరాలుగా తేలిందని నీటి పారుదల శాఖ డిఈ వెల్లడించగా స్థానిక రైతులు మండిపడ్డారు.అలుగును ధ్వంసం చేసి శిఖం భూమిని మొత్తం పెద్ద పెద్ద యంత్రాలు ఉపయోగించి చదును చేసిన తరువాత అలుగును అత్యంత తక్కువ ఎత్తులో పెట్టి ఎఫ్టిఎల్ గా ఎలా ఫిక్స్ చేశారని,గ్రామ నక్షలో 1986వ సంవత్సరం వరకు ఉన్న పహాణిలలో 25.19 ఎకరాలను శిఖం భూమిగా స్పష్టంగా పేర్కొన్నప్పటికి,నీటి పారుదల శాఖ అధికారులు ఆక్రమణదారులతో కుమ్మక్కై ఎఫ్టిఎల్ తక్కువ విస్తీర్ణంలో ధ్రువీకరణ చేస్తున్నారని, హైకోర్టును ఆదేశాలను సైతం పక్కదోవ పట్టిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సుమారు 8 అడుగుల ఎత్తు ఉన్న అలుగును పూర్తిగా ధ్వంసం చేసి ప్రస్తుతం 3 అడుగులకు చేర్చారని, ప్రస్తుతం ధ్వంసం అయిన అలుగును బట్టి ఎలా ఎఫ్టిఎల్ గా ఫిక్స్ చేస్తారని గ్రామస్థులు మండిపడ్డారు. ఆక్రమణదారులు ధ్వంసం చేసిన అలుగు,తూము మరియు కుంట కట్టను,వృథాగా పోతున్న వరద నీటిని పరిశీలించిన తహసీల్దార్, రెవెన్యూ రికార్డులను మరొకసారి పరిశీలించి త్వరలో మరొక సర్వే నిర్వహించి హైకోర్టుకు నివేదిక ఇస్తామని వెల్లడించారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి,

- **జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25:**

ప్రతి వ్యక్తి పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడు మానవుడు భూమిపై ఆరోగ్యంగా జీవించగలడని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి అన్నారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పరిపాలన భవనంలో వినాయక చవితి సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ హిందూ సమాజం జరుపుకునే అతిపెద్ద పండుగ వినాయక చవితిని, దీనిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకుల వలన




జల కాలుష్యం జరిగి జలచారాలు నశించి వాటి మునగడ ప్రశ్నార్థకమైందని, సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ ముందుకు వెళుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు, జిఎం (పి సి ఎస్) ఎం. నరసింహారావు, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజిఎం (ఈ %డ% ఎం) మదన్మోహన్, ఏటీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, డీజీఎం (ఆపరేషన్-సి %డ% ఐ), కె. శివ ప్రసాద్, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, డీజీఎం (పర్యావరణ) వాసుదేవ మూర్తి, మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి పాల్గొన్నారు

# ప్రణవ్ నివాసానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు..

- **సింగాపూర్ లో ఘనంగా స్వాగతం పలికిన ప్రణవ్.**
- **కాంగ్రెస్ మయమైన హుజూరాబాద్ ప్రధాన చౌరస్తాలు.**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 25**





స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజా జనహిత రెండవ విడత పాదయాత్ర కార్యకర్తల్లో మంచి జోష్ నింపింది.చొప్పదండి నియోజకవర్గంలో పాదయాత్ర ముగించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గానికి వెళ్ళే క్రమంలో హుజూరాబాద్ మండలం సింగాపూర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఇతర ముఖ్య నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు.సింగపూర్ పంచాయతీ కార్యాలయం నుండి ప్రణవ్ నివాసానికి ర్యాలీగా వెళ్లారు.అనంతరం ఆయన నివాసంలో అల్పాహారం తీసుకొని,కార్యకర్తలకు అభివాదం చేశారు.అగ్ర నాయకుల పర్యటనతో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో మంచి జోష్ నింపింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు వచ్చేలా కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,బ్లాక్ కాంగ్రెస్, బీసీ, ఎస్సీ, మైనారిటీ, యువజన, ఎన్ఎస్యూఐ, సేవాదళ్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు

## ఎబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



**జనసముద్రం న్యూస్ : ఆగస్టు 25 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్లు , స్కాలర్షిప్లు విడుదల చేయాలని మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడావిద్యార్థులభవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు పెండింగ్లో ఉండటం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

"రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి. అని బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు అందక విద్యార్థులు పై చదువులకు వెళ్లలేకపోతున్నారని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన బండి రాజశేఖర్ ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడం కోసం ఢిల్లీ పర్యటనలు చేస్తున్నాడే తప్ప, రాష్ట్ర విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. "కేవలం హామీల పేరు మీద, ఉచితాల పేరు మీద ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సిగ్గులేకుండా పరిపాలన కొనసాగిస్తున్నాడు. కేవలం డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ కాలం గడుపుతున్న ఈ ముఖ్యమంత్రి తన దగ్గర విద్యాశాఖను పెట్టుకొని రాష్ట్ర విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాడు." అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏబీవీపీ ఆరు గ్యారెంటీలను గుర్తు చేస్తూ, మహిళలకు స్కూటీలు, విద్యా భరోసా హామీలు ఏమయ్యాయని ప్రశ్నించింది.

తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్లను విడుదల చేయకపోతే ముఖ్యమంత్రి ప్రజాభవనన్ను ముట్టడిస్తా మని బండి రాజశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్ నాయకులు అరవింద్, అభి, నగేశ్ సోను మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితం

## రెయిన్ కోట్లు పంపిని చేసిన నగర పాలక సంస్థకు ధన్యవాదాలు



**జనసముద్రం న్యూస్ , ఆగస్టు 25**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ లు నగర పాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు.

గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రక్కన సోమవారం రోజున వాటర్ ట్యాంక్ ఆవరణలో జరిగిన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేషన్ లో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికుల కు చేతికి గ్లాజులు, మూతికి మాస్కులు, డెటాల్ లోషన్, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, టవలల్స్, చెప్పులు , ఇతర పని ముట్లు ఇవ్వాల్సి ఉండగా చాలా కాలం నుండి ఇవ్వడం లేదని, వీరికి సరైన సౌకర్యాలు కల్పించక పోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగేఅవిలేకఅనారోగ్యానికి గురితున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

కావున వెంటనే వారికి రక్షణగా వారికి కావాల్సిన వస్తువులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ పరిశుద్ధ్య విభాగం అధికారులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదే విధంగా ప్రతి డివిజన్ లో ఇంటింటికి చెత్త సేకరణ చేసే కార్మికులకు అదనంగా రోడ్లను ఊడవడం, చెత్త బండ్ల పై వెళ్ళడం, కాలువలు ఇతర పనులు అధికారులు చెప్పడం వల్ల వారు అధిక పని భారం వల్ల తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, కావున చెత్త సేకరణ చేసే కార్మికుల కు వేతనాలు అతి తక్కువగా ఇవ్వడం వల్ల పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారికి ఇచ్చే వేతనాలు సరిపోవడం లేదని, చాలిచాలని జీతాలతో దుర్భర జివితాలు గడుపుతున్నారని, పని చేస్తున్న కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జిల్లా కలెక్టర్ స్పందించి రామగుండం నగర పాలక సంస్థ లో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు చట్ట బద్ధమైన సౌకర్యాలు, వేతనాలు చెల్లించాలని, డివిజన్ల సంఖ్య పెరిగినందున కార్మికుల సంఖ్యను పెంచాలని, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను ఆరోగ్యం కుదుట పడినందున తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా డివిజన్ లలో పని చేస్తున్న కార్మికుల ను మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని, వారిని మానసిక వేదింపులకు గురి చేయకుండా సమయ పాలన పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇంకా ఈసమావేశంలోమహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీల నియామకం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఆగస్టు25**

సమాచార హక్కు చట్టం ఆదివారం రోజు కొత్తగా నియామకాలు జరిగినాయి. కోతుల నడుమ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సతీష్ ను ఎల్కతుర్తి మండల అధ్యక్షునిగా,హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామ అధ్యక్షునిగా బండ నరేందర్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ఆదేశాలమేరకు ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ కమిటీ ప్రజల కులాలు ప్రవేశించేందుకు మరియు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం పౌరులకు లభించాల్సినప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది.ముఖ్యంగా శివ శక్తి మరియు అసూ శక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజలగృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది .ఈ సందర్భంగా తమ నియామకం పట్ల ఇరువురు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో మా పూర్తిసేవను అంకితం గా ఉపయోగించుకుంటామని తెలిపారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి, జాతీయ ప్రధాన







కార్యదర్శి మల్లం వెంకటేశం కి,రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి సురా స్రవంతి,కి మా నియమకానికి సహకరించినటువంటి హుజురాబాద్ మండల అధ్యక్షుడు పల్లె సతీష్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారణకై నేడు నుండి తెలంగాణ విద్యార్థి పోరు బాట

## సిపిఐ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్




**జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఆగస్టు 25**

ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని పిడిఎస్యు డివిజన్ నాయకులు శ్రీవాణి, అనూజ ,కమలేష్ ,రాము ,శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వఉన్నత పాఠశాల బకులూరు

## పాఠశాల చుట్టూ భద్రత లేదు రాత్రి వేళ పశువులకు నిలయం పగలు విద్యార్థులకు బడి

**జనసముద్రంన్యూస్జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 25**

కొయ్యూరు మండలంఅల్లూరి జిల్లాబకులూరు గ్రామ పంచాయతీ లో ఉన్న పాఠశాల పరిస్థితి పాఠశాల చుట్టూ భద్రత లేక రాత్రులు సమయం లో పశు వులకునిలయంగా ఉంటుంది, పరిశుభ్రత లేదు కొందరు విద్యార్థులుఇక్కడ నుండి నెల్లిపూడి పాఠశాలకు వెళ్లి చదువుతున్నారు. ఎందుకు ఊరు లో ఉన్న పాఠశాలవదిలి వెళుతున్నారు వేరే ఊరు వెళ్లి పిల్లలుచదువుకోవాలనిఅక్కడ ఉన్న పాఠశాల జాయిన్ చేస్తున్నారు అప్పుడే అర్థం అవ్వాలి. అందుకేగ్రామస్తులు పెద్దలు నిరాశ తోపంచాయతీ పిసా అధ్యక్షులు కె. లక్ష్మణ్, పి. శ్రీను పంచాయతీ అధ్యక్షులు, బి. అప్పారావు సామజిక కార్యకర్తలు, బకులూరు పంచాయతీ, గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. పాఠశాలవిధానం మారాలి ఈ విషయంలో సంబందించిన అధికారులు పట్టించుకొని పాఠశాల లో ఉండవలిసిన విదంగాఉండాలిఅనిపాఠశాలఉపాధ్యాయుడుతీరుపద్ధతిమా రునట్లు తగు సూచనలు సలహాలు. హెచ్చరిక లు ఇచ్చిపాఠశాల భద్రతగా ఉండేటట్లు చూడాలి అని గ్రామస్తూలు కోరుతున్నారు.



# వెల్దండ మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

## కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారి ముఖ్య కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 25**

ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి అనంతరం సీనియర్ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం భారీ ఎత్తున టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ ఉప సర్పంచులు వార్డు మెంబర్స్ పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 25**

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్ ,మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి చంటిబాబు, నాయకులు గౌనిలాలయ గౌడ్, సత్తూరి వెంకటయ్య గౌడ్, సుధీర్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరుకోరు తిరుపతయ్య, పబ్బు శ్రీను, మహేందర్, కుమార్, కలకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలి

## నిర్మాణమై శిథిలావస్థకు చేరుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పేదలకు కేటాయించాలి-సిపిఎం డిమాండ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.25)జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలం కొండమడుగు లో సర్వే నెం.120 లోని ఏడకరాల ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని,అదేవిధంగా నిర్మాణమై శిథిలావస్థకు చేరుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పేదలకు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున ఈ మేరకు కొండమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి వై వెంకటేష్ కు సిపిఎం కొండమడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలోనే మేజర్ గ్రామ పంచాయతీ అయిన కొండమడుగు పారిశ్రామిక ప్రాంతం కావడంతో,స్వంత స్థలాలు లేని పేదలు మార్కెట్లో ఉన్న ధరలతో పోటీ పడలేక స్వంత స్థలాలను కొనుగోలు చేసుకునే స్థితిలో లేరని అన్నారు.ఇతర ప్రాంతాల వారు ఇక్కడి పరిశ్రమలలో పనిచేస్తూ ఇక్కడే నివాసం ఉంటూ స్వంత ఇళ్లు లేకుండా కిరాయి ఇళ్లల్లో ఉంటూ ఇబ్బంది పడుతున్నారని అన్నారు.గతంలో గ్రామసభ తీర్మానం చేసిన విధంగా సర్వేనెం. 120 లోని ఏడెకరాల ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించి,ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా 9 సంవత్సరాల క్రితం నిర్మాణం పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించకపోవడంతో అట్టి ఇల్లు నేడు శిథిలావస్థకు చేరుతున్నాయని,వెంటనే వాటిని అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి,శివగల్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకలపాలలో జోరుగా హుషారుగా

- పార్టీ యువ నాయకుడు బంటి లక్ష్మణ్ (తెలుగుదేశం)
- అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంబాలారంపంచాయతీ

**జనసముద్రం న్యూస్ జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 25**

కొయ్యూరుమండలం,,బాలారంపంచాయతీతెలుగుదేశం పార్టీ సంబందించిన పనులను నిర్వహించడంలో ఎంతో బాధ్యత కలిగి ముందుకు వెళుతున్నాడుతెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకూ అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు అర్థమైన విదంగా తెలియ జేస్తూ, కొన్ని పరిస్థితిలలో ప్రజల సమస్యలు పరిష్కారం విషయం లో చురుకుగా ఉండి పార్టీ కి మంచి పేరు తేవాలని తపన కృషి ఉన్న నాయకుడు బంటి లక్ష్మణ్ ఎప్పుడు పార్టీ చేసే మంచి పనులను ప్రజల కు తెలియ జేస్తూ, నమ్మకం గా పార్టీ కోసంనా ఊపిరి ఉన్నంత వరకుపనిచేస్తానని పత్రికద్వారా



ప్రకటన తెలియ జేశారు.

# ఒంటిమిట్టలో అందుబాటులోకి ఆధార్ సేవలు

## జనసముద్రం న్యూస్ వార్తకు స్పందన



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ ఆగస్టు 25**

ఒంటిమిట్టలో ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఒంటిమిట్ట మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఆధార్ సేవలు కోసం కడపకు వయ్య ప్రయాసలు ఓర్చి వెళ్లేవారు ఈ విషయం జనసముద్రం న్యూస్ లో ప్రచురించడం జరిగింది ఈ వార్త కు స్పందించి అధికారులు ఒంటిమిట్టలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆధార్ సేవలు సోమవారం నుంచి ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులోకి తెచ్చారు. ఈ ఆధార్ కేంద్రంలో కొత్త ఆధార్ నమోదు, పేరు, తల్లిదండ్రుల పేర్ల సవరణ ఇంటిపేర్ల లో తప్పులు పుట్టిన తేదీ తప్పులు సవరించుకోవడం చిరునామా మార్పు ఫోటో వేలిముద్రలు బయోమెట్రిక్ ఆధార్ అప్డేట్ మొబైల్ నెంబర్ ఈమెయిల్ ఐడి తదితరు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఒంటిమిట్ట మండల కేంద్రంలో ఆధార్ సేవలు అందుబాటులోకి రావడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు

# హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు ప్రేరణ తరగతి.

**కొయ్యూరు జనసముద్రం న్యూస్, జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 25**

అల్లూరి జిల్లా విద్యార్థుల యొక్క సామర్థ్య అభివృద్ధికై మోటివేషన్ కార్యక్రమాన్ని హెల్పింగ్ హాండ్స్ పౌండర్ మాస్టర్ మల్లేష్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లలు దూరదృష్టి కలిగి, జీవితంలో గొప్ప స్థాయికి వెళ్లాలంటూ కలలు కంటూ చదివి ఆ కలలు సాకారం చేసుకోవాలని,మన ఏజెన్సీ గిరిజన ప్రాంతం నుండి నర్సీపట్నం టౌన్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులందరు పట్టుదలతో చదవాలని, ఏదో సాధించాలనే కసి ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థి హృదయంలో ఉండాలని, అప్పుడే మనం అనుకున్నది సాధించగలమని, బంగారు భవిష్యత్ ఎవరో ఇస్తే పొదుకునేది కాదని, నీకు నీవే సాధించుకునేదని తెలియజేసారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

## అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్ష పదవికి బయో డేటా సమర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 25**

సోమవారం రోజు రాయచోటి పట్టణంలో సుధా కల్యాణ మండపంలో అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు మరియు కార్యదర్శుల ఎన్నిక కోసం వచ్చిన త్రిసభ్య కమిటీ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారు,అప్కాబ్ చైర్మన్ రామాంజనేయులు కర్నూల్ డీసీమ్స్ చైర్మన్ నాగేశ్వరావు యాదవ్ విచ్చేసి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై అధ్యక్ష పదవికి బయో డేటా సమర్పించినారు.

## స్టేట్ గెస్ట్ హౌస్ నందు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 25**



రాజంపేట పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా జిల్లా కేంద్రం రాయచోటి కి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి స్టేట్ గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ మరియు ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జిలు టిడిపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



## అన్నమయ్య జిల్లా అధ్యక్ష పదవి రెసులో తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 25**

రాయచోటి నియోజకవర్గం లో జరిగిన తెలుగుదేశం పార్టీ త్రిసభ్య కమిటీకి జిల్లా అధ్యక్ష పదవి రేసులో తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి ఉన్నారు. పార్టీ అధిష్టానానికి తన నామినేషన్ పత్రాన్ని అందించారు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆశీస్సులు నాకు ఉన్నాయనినాకు చెప్పారు. ఆయనకు రాష్ట్రస్థాయి నాయకుల ఆశీస్సులు ఉన్నాయని మరీ మరీ తెలిపారు

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**చిన్నమండెం జనసముద్రం న్యూస్ ఆగస్టు 25**

సోమవారం రోజు ఉదయం పడమటికోన గ్రామం వడ్డేపల్లి నందు నూతనంగా వెలిసినటు వంటి శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .

ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మంత్రి ని గజమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు..

## రాయచోటి కేంద్రం లో రాజంపేట పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి ఆనం

### కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు అధిష్టానం కచ్చితంగా న్యాయం చేస్తుంది మంత్రి. మండిపల్లి





**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 25:**

సోమవారంరోజుపట్టణంలోని సుధా కళ్యాణమండపంలో జరిగిన రాజంపేట పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశం లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ,రాష్ట్ర పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న మరియు పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

అలాగే పదవులు కూడా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## వినాయక చవితి పండుగ అంటేనే, ప్రకృతితో ముడిపడిపండుగ

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**



ఏలూరు జిల్లా జీలుగుమీల్లి మండలం వినాయక చవితి అంటేనే ప్రకృతితో కుడి ఉంటుందని, అందుకే ఈ పండుగ కు ఉపయోగించే, ప్రతిమని గానీ, పత్రి గాని.. ప్రకృతి రూపాలేనని, వినాయకుడిని పూజించడం ద్వారా, పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యత నిర్వహించినట్లు అవుతుందని, వినాయకుడి బొమ్మను మట్టితోనే చేయాలని శాస్త్రం కూడా చెబుతుందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలు..

విష పదార్థాలతో సమానమని, అవినీటిలో కలిసినా, ఆ రంగులు మనం పీల్చిన.. మంచిది కాదని...

అందుకనే మట్టితో చేసిన "వినాయకుడిని పూజిద్దాం... ప్రకృతిని పరిరక్షిద్దాం ".. అనే నినాదంతో ముందుకు వెళ్దామని.. ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ వేదుల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. నేడు జీలుగుమిల్లి మండలం, దర్భగూడెం లో విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో.. దర్భ గూడెం గ్రామంలో "మట్టి వినాయకుని ప్రతిమ"లను గడపగడపకి.. కార్యకర్తలచే పంపిణీ జరిగింది.. ఈ కార్యక్రమంలో అందులో బీజేపీ ప్రధాన కార్యదర్శి పులగం వెంకట సుబ్బారెడ్డి, ఏలూరి చందు, పైడిమర్ల రాజశేఖర్ రెడ్డి, పర్రెడ్డి, రెడ్డి మధు నగేష్, పల్లంటి ఆంజనేయులు,.మరియు యువకులు పాల్గొన్నారు. వేదుల జనార్ధన రావు.


## ముప్పికుంట్ల గ్రామ సమస్యలపై వినతి పత్రం



**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 26:**

మండలంలోని ముప్పికుంట్ల గ్రామ సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి సిపిఎం నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. సోమవారం ముప్పికుంట గ్రామంలో సిపిఎం పార్టీ నాయకత్వన ఇటీవల కురిసిన వర్షాలకు బీసీ కాలనీలో రోడ్లన్నీ అద్వానంగా తయారై ఏనాడో తీసిన సైడు కాలువలలో సిల్టు పేరుకుపోయి ఉన్నాయి, కరెంట్ లైట్లు వెలగడం లేదు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన అందర్నీ గుర్తించి ఇవ్వాలని, అదే విధంగా గ్రామంలో మలేరియా, డెంగ్యూ ఫీవర్ వచ్చినవి బ్లీచింగ్ చల్లాలని, టవర్ బజార్లో నీళ్లు రాక ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. కావున తదితర డిమాండ్లతో పంచాయతీ కార్యదర్శికి మెమొరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బంధం రాజ్యం,పార్టీ మండల కమిటీ సభ్యులు కొరివి, కందికొండ శ్రీను, అప్పారావు, గ్రామ కమిటీ సభ్యులు వీరబాబు, నజీర్, ఎస్.కె హసన్, కోటేశ్వరరావు, భద్రాచలం, పిల్లుల నాగేశ్వరావు, మోదుగుల శ్రీను, బోయినపలి గురవయ్య, చింతాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి హృదయపూర్వక అభినందనలు: మెగా అభిమానులు



**రాజుపాలెం:)(జన సముద్రం)**

ఈ తెలుగు రాష్ట్రాల్లో వందల కోట్లు, వేల కోట్లు సంపాదించిన వారు ఎంతోమంది ఉన్నారు. కోట్లకు పడగలెత్తిన వాళ్ళు వేలల్లో ఉంటారు. కానీ కష్టపడి సంపాదించిన డబ్బుతో సాయం చేయడానికి అందరికీ చేతులు రావు. దానం చేయడానికి మనసును దాటి ముందుకు ఆలోచించరు.

కష్టపడి సంపాదించిన లేదా సాదించినది ఏదైనా దానం చేయాలంటే చాలా కష్టం. కానీ అలాంటి దానాలకు, త్యాగాలకు కేరాఫ్ అడ్రస్ మెగా ఫ్యామిలీ అని చెప్పక తప్పదు.

మెగాస్టార్ చిరంజీవి

70వ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి రూపాయల చెక్కును అందించిన చిరంజీవి కి రాజుపాలెం మెగా అభిమానులు అభినందనలు తెలియజేశారు. గతంలో కూడా ఇలాగే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు చెరో కోటి రూపాయల చెక్కులను అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

వైజాగ్ కు తుఫాను వచ్చినా.. విజయవాడకు వరదలొచ్చినా.. తెలంగాణా అయినా.. ఆంధ్రా అయినా తెలుగు జాతి ఆపదలో ఉందంటే బాధితులకు అండగా మొదటి అడుగు పడేది మెగా కుటుంబం నుండే అని వారు తెలియజేశారు.

గోరంత చేసి కొండంత చెప్పుకునే కాలంలో.. ప్రతి చిన్న సాయాన్ని సోషల్ మీడియాలో చూపించుకునే రోజుల్లో.. కోట్లకు కోట్లు గుప్త దానాలు చేసే వాళ్ళు మా మెగా ఫ్యామిలీ అంటూ మెగా అభిమానులు మురిసిపోయారు.

రక్త దానం నుండి నేత్రదానం వరకు, కళాకారులు నుండి కర్షకుల వరకు, కార్మికులు నుండి సైనికుల వరకు, కరోనా బాధితులు నుండి కిడ్నీ బాధితులు వరకు బాదలు ఏవైనా బాధితుల పక్షాన నిలబడేది మాత్రం మెగా ఫ్యామిలీనే అని గర్వపడుతున్నారు.

చిరంజీవి దారిలో పోటీ పడుతూ మెగా హీరోలంతా దానాలు చేయడం తమ లాంటి అభిమానులకు గర్వకారణమన్నారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్, నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, ఉపాసన వీరంతా తెలుగు నేలపై చూపే ప్రేమకు మేమెప్పుడు అభిమానులమేనని ఆనందం వ్యక్తం చేశారు.

అభినందనలు తెలిపిన వారిలో దుడుకు రామారావు, కుర్రా అంజి, పెమ్మా అంకమ్మరావు, కొజ్జా శ్రీనివాసరావు, చెవుల అంజి, దంతాల గోపి, చొక్కా మల్లికార్జునరావు, కేదారి రమేష్, చొక్కా నాగరాజు, పులిబండ్ల లక్ష్మీనారాయణ, పెమ్మా నాగరాజు, చొక్కా వేణు, పెమ్మా చిన చెన్నయ్య, పగడాల శ్రీనివాసరావు, సమారి సైదారావు, చంద్రశేఖర్ నాయక్, కటకం గోపి, రాయల రమేష్, చిట్టెంశెట్టి గోపి, చిట్టెంశెట్టి నరేంద్ర, పులిబండ్ల గోపి, పులిబండ్ల నరసింహారావు, మొర్రిబోయిన రాముడు, నారాయణపురం అంజి, దాశరథి మోహన్, ఆకుల కోటేశ్వరరావు, గుబిలి కోటేశ్వరరావు తదితరులున్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు చెప్పాలని సవాల్

### వైస్సార్సీ పార్టీ మండలధ్యక్షుడు అప్పారావు.

**కొయ్యూరుజనసముద్రం న్యూస్.**
**జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు25:**



కూటమి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు యేడాదిన్నర కాలంలో ప్రజలకు ఏమి చేసారో?సాధించిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించాలని కొయ్యూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిడిజానా అప్పారావు సవాల్ విసిరారు.వైసీపీ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలను చూసి కళ్ళు మూసుకొని కూటమి నాయకులు విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయాలను ఏర్పాటు చేసి, సచివాలయ ఉద్యోగులను నియమించి, ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకే చేర్చారని గుర్తు చేశారు.ఏండియు వాహనాల ద్వారా దాదాపు 40 వేల మందికి ఉపాధి కల్పించారని,అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో సంక్షేమ కార్యక్రమాలు కనీసం నత్తనడకన కూడా సాగలేదని ఆయన ఆరోపించారు.వైసీపీ ప్రభుత్వంపై జీవో నెంబర్ 3 తొలగింపు విషయంలో విమర్శలు చేసే కూటమి నాయకులు,అప్పట్లో జీవో నెంబర్ 3 కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు రోడ్లెక్కి బందులు చేసిన్నప్పుడు మండలానికి చెందిన కూటమి నాయకులు ఏమైపోయారు అని అడిగారు.

కూటమిప్రభుత్వంవికలాంగులపెన్షన్లనుతొలగించి, వారిని మండల కార్యాలయాల చుట్టూ తిప్పుకొని భౌతికంగా హింసించిందని ఆయన ఆరోపించారు.

అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం వంటి పథకాలు చాలామందికిఅందలేదని,మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగులకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీలను కూటమి ప్రభుత్వం మరిచిపోయిందని ఆయన విమర్శించారు.

గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను అడిగితే ఏ ప్రభుత్వం వారికి మేలు చేసిందో వారే చెబుతారని అప్పారావు సవాల్ విసిరారు.

## ఘనంగా నిర్వహించిన నరసరావుపేట వాసవి జాగృతి క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం

### వాసవి జాగృతి స్టార్ ప్రోగ్రాం ప్రసంగం అద్భుతంగా ఉందన్న ఆర్యవైశ్య మహిళలు

**జనసముద్రంన్యూస్, ఆగస్టు 25**





పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్ లో గల విజయ్ కళ్యాణ మండపంలో వాసవి జాగృతి స్టార్ ప్రోగ్రాం మరియు నూతనముగా ఏర్పాటు చేసిన వాసవి జాగృతి క్లబ్ నరసరావుపేట 30 మంది లైఫ్ లాంగ్ మెంబర్లు మరియు 30 మంది వార్షిక సభ్యులుగా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని గవర్నర్ రంగారత్నశ్రీ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షులు తిరువీధి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ కళ్యాణమస్తు కార్యక్రమం పేద ఆర్యవైశ్యులకు ఏడుగురికి ఉచితంగా వివాహం జరిపించుట, గుప్పెడు బియ్యం పథకం అమావాస్య రోజు సేకరించిన బియ్యాన్ని వివిధకార్యక్రమాల్లో ఉపయోగించుట, ఇంటర్నేషనల్ నుండిఅనేక కార్యక్రమాలు తెలియజేస్తూ మున్ముందు ఇంకా అభివృద్ధి పథంలో నడిపించుకుంటూ పేద ఆర్యవైశ్యులకుసహాయంగాఉంటుందనితెలియజేశారు ,గౌరవ అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు దేవాలయాల అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటారని కొనియాడుతూ ఎన్డీఏ కూటమి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం గురించి, ఎన్డీఏ కూటమి నుండి లభించే పథకాల వివరణ తెలియజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో స్టేట్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, స్టార్ ప్రోగ్రాం ప్రొసీడింగ్ ఆఫీసర్ తుమ్మలవెంకట సాయి నాగభూషణం, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీలు గ్రంధి హనుమంతరావు, గుడివాడ వెంకట రవీంద్ర కుమార్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అన్నవరపు సంచిత, వివిఎంసీ కార్డు ఇన్చార్జి రంగా చంద్రశేఖర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు, డిప్యూట గవర్నర్లుయక్కలసుజాత,ముచ్చర్ల.రామకోటేశ్వరరావు , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, క్లబ్ అధ్యక్షురాలు మద్ది అంజనీ దేవి,ప్రధాన కార్యదర్శి నంబూరు లీలా కుమారి, కోశాధికారి ఓబులశెట్టి అనురాధ, తదితర క్లబ్ సభ్యులుఆర్యసంఘనాయకులుతదితరులుపాల్గొన్నారు .

## కొయ్యలగూడెం పోలీసుల అప్రమత్తతతో యువకుడి ప్రాణ రక్షణ

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల ఆగస్టు 25,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం , కొయ్యలగూడెం గ్రామానికి చెందిన త్రినతి అయ్యప్ప (తండ్రి: సుబ్రహ్మణ్యం, వయసు: 27 సంవత్సరాలు), ప్రస్తుతం అశోక్‌నగర్‌లో నివసిస్తూ, కుటుంబ కలహాలకారణంగా తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఆవేశంతో కొయ్యలగూడెం అశోక్‌నగర్‌లో ఉన్న సెల్‌టవర్‌పైకిఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, సమాచారం అందుకున్న వెంటనే పోలవరం డిఎస్పీ వెంకటేశ్వరరావు, పోలవరం ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు కొయ్యలగూడెం ఎస్ఐ చంద్రశేఖర్ తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్య బెదిరింపులు చేస్తున్న ఆ యువకుడిని పోలీసులు ఓర్పుతో సముదాయించి, సురక్షితంగా క్రిందకు దించారు, తరువాత అతనికి తగిన కౌన్సెలింగ్‌ఇచ్చి,కుటుంబసభ్యులవద్దకుఅప్పగించారు. ఈ వేగవంతమైన చర్యల వలన ఒక ప్రాణం రక్షించబడింది, పోలీసులు చూపిన అప్రమత్తత, సేవా భావం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యంగా కొయ్యలగూడెం ఎస్ఐ చంద్రశేఖర్ మరియు వారి సిబ్బందిని ప్రశంసలతో అభినందించారు.





## శ్రీ స్వామి వారి కి బంగారపు యజ్ఞోపవీతము కానుక

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఆగస్టు 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి భక్తులు భీమవరం వాస్తవ్యులు పిన్నమ రాజు శ్రీనివాసరాజు, విజయ వర్మ భూపతి రాజు, శివ రామ రాజు సోమవారం ఉదయం106గ్రాములబంగారముల యజ్ఞోపవీతము కానుక గా సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. కానుకుని ఆలయ ఆఫీసులో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి కి ఎరుపు రాళ్లు 20 , ఆకుపచ్చ రాళ్లు 4, తెలుపు రాయ 1 పొందుపరిచిన లాకెట్ తో 106 గ్రాముల యజ్ఞాపవీతము కానుక గా అందించారు. దాతలకు బాండు పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించారు.

## అనురాధ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బొట్ల శ్రీనివాసరావు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 25**

మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలుపచ్చిపాలఅనురాధ పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ వైద్యులు, శివశంకర హాస్పిటల్ డాక్టర్ బొట్ల శ్రీనివాసరావు ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనురాధ మేడం ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## నేడు రాయి. క్రిష్ కార్తికేయన్ 14, వ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ ఆగస్టు 25:**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం అక్షర స్కూల్ అధినేతలు రాయి. మల్లికార్జున్, రాయి. స్రవంతి దంపతులు చిట్వేలి మండలం ప్రముఖ విద్యాలయం అక్షర స్కూల్ అధినేతలు వారి తనయుడు క్రిష్ కార్తికేయన్ 14వ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ మరియు ఆశ్రమ బృందం వారి ఆధ్వర్యంలో
వినాయక చవితి ముందు రోజు దివ్యాంగులకు, ఓయో వృద్ధులకు, బాల బాలికలకు అద్భుతమైన అన్నసంతర్పణం జరిపిస్తున్నట్లు మధ్యాహ్నం మరియు రాత్రి అక్షర స్కూలు అధినేతలు వారి తనయుడు పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి మరియు ఆర్గనైజింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం నందు పత్రికా రంగానికి ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

## ఉచిత బస్సు వలన జీవనోపాధిని కోల్పోతున్న ఆటో డ్రైవర్లు ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 25**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో జీవనోపాధిని కోల్పోయి రోడ్డున పడుతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సోమవారం నాడు ఆటో డ్రైవర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఆటో డ్రైవర్ల జీవన స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని చేయూతనందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లు మాచర్ల తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా అబ్రహం లింకన్ మాట్లాడుతూ మాచర్ల పట్టణం నుండి పలు మండల గ్రామాలకు ప్రజా అవసరాల నిమిత్తం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సామాగ్రిలను తరలిస్తూ, ప్రయాణికులకు అందుబాటులో ఉంటూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు నేడు జీవనోపాధిని కోల్పోయి ఆకలి కేకలతో బాధపడుతున్నారని ఆయన తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీరుస్తున్న ఆటో డ్రైవర్లు నేడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్లు జీవనోపాధి పూర్తిగా కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. స్త్రీ శక్తి పథకం (ఉచిత బస్సు పథకానికి )మేము వ్యతిరేకులం కాదు అని, ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పై కనికరం చూపి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రతి ఆటో డ్రైవర్ కు ఆటో కొనుగోలు నిమిత్తం 50 శాతం సబ్సిడీని ప్రభుత్వం కల్పించాలని, ఫ్యామిలీ ఇన్సూరెన్స్, ప్రత్యేక సంక్షేమ బోర్డు ,నివాస స్థలాలు, ఇంటి నిర్మాణం జీవన భృతికిగాను సంవత్సరానికి 30 వేల రూపాయలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘ నాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి బి కృష్ణమోహన్ సోమవారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.అనంతరం ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి స్వామి వారి జ్ఞాపికను అందించారు. డి ఈ ఓ భద్రాజీ , ఏఈఓ నటరాజరావు , ఎస్సై సుధీర్ బాబు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు సోమవారం ఉదయం ప్రమోద కళ్యాణ మండపం ఆవరణలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రత ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. 38 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపు లో శ్రీ వారి కి నగదు రూపేణ 3,61,54,678/- రూపాయలు బంగారం 261 గ్రాములు, వెండి 6 కేజీల 834 గ్రాములు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కానుకలుగా వచ్చాయన్నారు. అలాగే పాత 500 /- రూపాయలు నోట్లు 24 , 1000 /- రూపాయల నోట్లు 1, 2000 రూపాయలు నోట్లు 27, పలు విదేశీ కరెన్సీలు వచ్చాయి ఈవో తెలిపారు. ఈ క్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఆలయ సిబ్బంది, భక్తులు, సేవకులు పాల్గొన్నారు.

## కుటుంబ తగాదాలను కాంగ్రెస్ పై వేయడం తగదు:- వెంకటేశ్వరరావు



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 25: డిండి :**

వ్యక్తిగతమైన కుటుంబ తగాదాలను కాంగ్రెస్ పార్టీపై వేయడం తగదని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు అన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
మండలంలోని సింగరాజుపల్లి,ఎర్రగుంటపల్లి గ్రామాలలో ఇటీవల జరిగిన ఘటనలకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.వ్యక్తిగత కక్షలు, కుటుంబ తగాదాలను కాంగ్రెస్ పార్టీ మీద రుద్దడం సరికాదన్నారు.ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు మరోసారి చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## వైసీపీ మండల కన్వీనర్ గా దోమకాల వెంకటేశ్వర్లు



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 25 పుల్లలచెరువు:**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుల్లలచెరువు మండల కన్వీనర్ గా ఆర్ ఉమ్మడివరం గ్రామ వైసీపీ నాయకులు దోమకాల వెంకటేశ్వర్లు నియమించారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వెంకటేశ్వర్లు ను నియమించారు.
ఈ మేరకు నియామక పత్రాలు అందాయి. వెంకటేశ్వర్లు గతంలో రాచకొండ ఎంపీటీసీగా పనిచేశారు. ఈయన పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేశారు. గతంలో మండల సచివాలయం కన్వీనర్ గా పని చేశారు. పార్టీ కార్యకర్తలను ఎల్లప్పుడూ ఆప్యాయంగా పలకరించడం, కార్యకర్తల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంకటేశ్వర్లు మృదుస్వభావి, మంచి వ్యక్తిగా పేరుపొందాడు. పార్టీ ప్రారంభించిన తర్వాత బీసీ ( యాదవ) సామాజ వర్గానికి పదవి దక్కడం ఇది మొదటిసారి.కార్యకర్తలకుఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తానని, మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు తెలిపారు. పార్టీలో తమను గుర్తించి పదవి ఇచ్చేందుకు సహకరించిన ఒంగోలు పార్లమెంటు కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బూచిపల్లి శివప్రసాద్ రెడ్డి, శాసనసభ్యులు తాడిపర్తి చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పైసా పైసా లెక్క చెప్పాల్సిందే : డిసిఒ వెంకట్ రెడ్డి.



**మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 25 మల్కాజిగిరి:-**

మేడ్చల్ నియోజకవర్గం, అహ్మద్గూడా రెండు పడకల డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల నుండి సొసైటీ రిజిస్ట్రేషన్, ఎలక్షన్ల ఖర్చుల నిమిత్తం 300 రూపాయలు ప్రతి లబ్ధిదారుడి నుండి తీసుకోవడం జరుగుతుందని సోమవారం డిసిఓ వెంకట్ రెడ్డి తెలిపారు.రెండుపడకల లబ్ధిదారులుమోసపోకుండా, లబ్ధిదారుల నుండి ప్రతి నెల మెయింటెనెన్స్ రూపంలో వసూలు చేస్తున్న డబ్బులు పక్కదారి పట్టకుండా ఉండడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సదరు రిజిస్ట్రేషన్లు చేస్తున్నామని తెలిపారు. 300 రూపాయలలో 110 రూపాయలు బ్యాంకు ఖాతానిమిత్తం మిగతా డబ్బులు ఎలక్షన్ల సమయంలో అధికారులు, పోలీస్ సిబ్బంది ఇతర ఖర్చులకు ఈ డబ్బులు వాడుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.
సెప్టెంబర్ నెలలో రెండు పడకల లబ్ధిదారులకు ఎలక్షన్లో నిర్వహించి సొసైటీని ఏర్పాటు చేస్తామని, సొసైటీ ఏర్పడ్డాక ప్రతినెల లబ్ధిదారుల నుండి వసూలు చేస్తున్న మెయింటెనెన్స్ డబ్బుల లెక్కలు ప్రతినెలకలెక్టర్ కార్యాలయానికి వచ్చి సంబంధించిన కోఆపరేటివ్ సభ్యులు వివరాలు తెలిపాల్సిన అవసరం ఉంటుందని అన్నారు.
గతంలో ఇప్పటివరకు లబ్ధిదారుల నుండి వసూలు చేసిన మెయింటెనెన్స్ డబ్బుల వివరాలు లెక్కలు ఎలా తేలుస్తారని విలేకరులు అడిగిన సమాధానానికి డిసిఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారుల ప్రతి పైసా లెక్కలను సంబంధించిన కమిటీ సభ్యుల నుండి వివరాలు తీసుకుంటామని, లెక్కల్లో ఏమైనా తప్పిదాలు జరిగితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




# సర్వే నెంబర్ 10 41 వ్యవసాయ భూములను సాగు చేస్తున్న 300 మంది రైతులను కాపాడండి

జనసముద్రం న్యూస్ ఆగస్టు 25 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్నియోజకవర్గ

హుజూర్నగర్ మద్దూంనగర్ ఎర్రగట్టు గ్రామాల మధ్య ఉన్నటువంటి 1041 సర్వేనెంబర్ లో 300 మంది రైతులు సాగు చేస్తున్నారు వారందరూ కూడా చిన్న సన్న కారు రైతులు అరెకరం ఎకరం రెండు ఎకరాలు కల రైతులు వీరు తాతల తండ్రుల కాలం నుండి నేటి వరకు అట్టి భూములపై వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనాధారం కొనసాగిస్తున్నారు ఈ భూములు గతంలో ఇందిరా గాంధీ పిరియడ్లో ఈ రైతులకు పట్టాలి ఇచ్చినారు అట్టి భూములను ఆనాడు సాగుకు అనుకూలంగా లేకుండా ఉన్నాయి చెట్లు పుట్టలతో నిండి ఉన్నాయి మా రైతులము వ్యవసాయ యోగ్యానికి అనుకూలంగా కట్టలు పోసుకొని సాగు చేసుకుంటున్నాము

సాగరాయకట్టుకి టై యిలాండ్ భూములైనందున బావులు బోర్లు కరెంటు మోటార్లు పెట్టుకొని వ్యవసాయం చేసుకుంటున్నాము ఇట్టి భూములనే నమ్ముకుని మా ఆడపిల్లలకు కట్న కానుకల కింద ఇస్తున్నాము ఎవరికి ఆపద వచ్చినా

ఈ భూములనే తాకట్టుపెట్టిఅప్పులు తెచ్చి ఆరోగ్యాలని కాపాడుకుంటున్నాము

వంశపారంపర్యంగా తాత ద్వారా తండ్రికి తండ్రి ద్వారా కొడుకుకి ఈ విధంగా జీవిస్తున్నాము ఇప్పుడు నెత్తి మీద పిడుగు పడినట్టు ప్రభుత్వం వారు అగ్రికల్చర్ కాలేజీ కట్టడానికి వ్యవసాయ అధికారులు రాజకీయ నాయకులు ఈ భూములను చూసి వెళ్ళినారు తదుపరి వారం రోజులకు సర్వే కూడా మొదలు పెట్టినారు అట్టి సర్వేలను మా చిన్న




సన్నకారురైతులమూ అడ్డుకున్నాము ఇట్టి భూములు కోల్పోయినచోమా బ్రతుకులు వీధిపాలై జీవనాధారం లేక ఆత్మహత్యలే శరణ్యము మా ఆడపిల్లలను వదిలేసే పరిస్థితి దాపురించవచ్చును ఇట్టి భూములకు రైతుబంధు రైతు బీమా వస్తనే ఉన్నాయి ఇట్టి భూములకు బ్యాంకులలో క్రాప్ లోన్స్ ఇస్తున్నారు ఇట్టి భూములు కోల్పోయినచో బ్యాంకు అప్పులు తీర్చలేని పరిస్థితి దయచేసి మా భావములు మాకు ఉంచవలసిందిగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారికి మెమోరాండం ద్వారా విన్నవించనైనది కార్యక్రమంలో మాట్లాడిన వారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి చనగానిసైదులుఇందిరాల నారాయణ పాల్గొన్నవారు చనగాని సైదులు కటారి లింగయ్య ఎర్రదు వెంకట్ రెడ్డి కంచర్ల అరవింద రెడ్డి కృష్ణమూర్తి పశ లక్ష్మి చెనగాని రావనరసమ్మ గోసుల నరసింహారావు పుల్లెందుల ధనమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసినారు

# క్రీడా పోటీలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం.

- విద్యార్థులు మంచి క్రీడాకారులుగా రాణించాలి
- వెంపటిలో ఎస్ జి ఎఫ్ కబడ్డీ క్రీడలను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్...గుడిపాటి సైదులు:

తుంగతుర్తి, ఆగస్టు 25,(జన సముద్రం న్యూస్):

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో క్రీడలకి మానసికొల్లాసానికి క్రీడలు దోహదపడతాయని, మంచి క్రీడాకారులుగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ఆకాంక్షించారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి కబడ్డీ క్రీడలను గుడిపాటి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ వెంపటి గ్రామం కబడ్డీ క్రీడలకు పెట్టింది పేరుగా ఎంతోమంది క్రీడాకారులుగా తీర్చిదిద్ది తద్వారా ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే విధంగా తీర్చిదిద్దిన ఈ గ్రామంలో నిర్వహిస్తున్న పోటీలను నా చేతుల మీదుగా ప్రారంభించడం నా అదృష్టంగా



భావిస్తున్నట్లు తెలిపారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతి విద్యార్థిని, విద్యార్థి గెలుపు ఓటమి పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కబడ్డీ క్రీడలు రెండు రోజులు నిర్వహించనున్నట్లు ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ కొండగడుపుల యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్ తన చక్కటి వాగ్దాటి తో యాంకరింగ్ చేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం మార్చి ఫస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి తో పాటు షీల్డ్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయినీ లింగయ్య, ఎస్ జి ఎఫ్ నియోజకవర్గ బాధ్యులు యాకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ,జెడ్పిహెచ్ఎస్ప్రధానోపాధ్యాయులు శ్రీను,రావులపల్లి ప్రధానోపాధ్యాయురాలు గీత, గ్రామ కార్యదర్శి వీరేందర్, క్రీడల నిర్వహణకు సహకరించిన దాతలు శ్రీకాంత్ చార్యులు,మాజీ ఎంపిటిసి గాజుల యాదగిరి, గుండగాని అంజయ్య, కోరుకొప్పుల చంద్రయ్య, రచ్చ చంద్రమౌళి,అబ్బ గాని మహేష్, వెంకన్న, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మండల కాంగ్రెస్ కమిటీలకు అధ్యక్షులు నియామకం

కుందుర్పి, ఆగస్టు 25, జన సముద్రం :

ఏపీసీసీ అధ్యక్షులు వై,యస్, షర్మిల రెడ్డి , డీసీసీ అధ్యక్షులు, మధుసూదన్ రెడ్డి , ఆదేశాల మేరకు సోమవారం కుందుర్పి మండలం కాంగ్రెస్ పార్టీ కమిటీ నియమించడం జరిగిందని ఒక ప్రకటనలో వారు పేర్కొన్నారు..



కుందుర్పి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జి, బొజ్జప్ప. ఉపాధ్యక్షులుగా బి, హనుమంతరాయుడు, డీసీసీ కార్యదర్శిగా రామాంజినేయులు, కుందుర్పి. సెట్టురు, కంబదూరు బి,బ్లాక్ అధ్యక్షులు గా, గౌని తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శిగా ,అపిలేపల్లి, మారుతి. కార్యదర్శిగా, నిజవల్లి గోపాల్. టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గా,కె , హనుమంత రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు గా ,రోషన్ సాబ్,యస్,సి, సెల్ అధ్యక్షులు గా, హెచ్, ఆంజనప్ప. మహిళా అధ్యక్షులుగా ,పి. పార్వతమ్మ, బీసీ సెల్ అధ్యక్షులుగా, నిజవల్లి, రామన్న. నిజవల్లి గ్రామం పంచాయితీ అధ్యక్షులుగా, నిజవల్లి హనుమంతరాయుడు, రైతు కిసాన్ సెల్ అధ్యక్షులుగా ,ఎం. చంద్రశేఖర్ నియమించపడ్డారు అని వారు తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25:

జైపూర్ మండలంలోని నర్వ గ్రామ శివారులోని పేకాట స్థావరంపై దాడి చేసినట్లు జైపూర్ ఎస్సై జె. శ్రీధర్ వెల్లడించారు. పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీధర్ వివరాలు వెల్లడించారు. అరెస్టు చేసిన వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు రూ 14100 నగదును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. స్థానిక మండల పరిధిలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన



చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జిల్లా ఎస్పీ , గురజాల డిఎస్పీ ఆదేశాల మేరకు వినాయక ఉత్సవ మండలాలకు పర్మిషన్ తప్పనిసరి : ఎస్ఐ సమందర్ వలి




జనసముద్రంన్యూస్, ఆగస్టు 25, వెల్దుర్తి మండలం:

ఈ సంవత్సరం గణేష్ ఉత్సవాల కోసం పర్మిషన్ తీసుకోవడం మరింత సులభం అయ్యిందని గమనించగలరని వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకు ముందు ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగతంగా పోలీస్ స్టేషన్‌కి వచ్చి పర్మిషన్ దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ganeshutsav.net అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఈ వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నమోదు చేసుకోవడంతో అన్ని విభాగాలకు సమాచారం చేరుతుంది. పోలీస్ విభాగం తనిఖీ చేసిన తర్వాత నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (NOC) ఇవ్వబడుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి QR కోడ్ తీసుకుని పందిరి వద్ద అతికించుకోవాలని డి.ఎస్.పి జగదీష్ సూచించారన్నారు.

అలాగే, ఈ పండుగలో డీజే పర్మిషన్ ఇవ్వబడదు. కేవలం మైక్ మాత్రమే ఉపయోగించుకోవాలని, విగ్రహాల ఎత్తు 12 అడుగులకు మించి ఉండకూడదని డీఎస్పీ జగదీష్ స్పష్టం చేసినట్లు,. విద్యుత్ వంటి ఇతర అనుమతులు సంబంధిత విభాగాల నుంచి ముందుగానే పొందాలని సమందర్ వలి సూచించారు. ఈ పండుగను ప్రజలు ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో, మంచి వాతావరణంలో, అన్ని శాఖలకు సహకరించి గణేష్ ఉత్సవాలు విజయవంతంగా జరగాలని కోరుతున్నామని ఎస్ఐ సమందర్ వలి ఆకాంక్షించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram